Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SUPARTHAJA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 138 విశాఖపట్నం, 09 మార్చి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సుబ్బరామిరెడ్డిచే 39 వ మహా కుంభాభిషేకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లోకకళ్యాణార్థం విశాఖ రామకృష్ణ బీచ్ వద్ద 39 వ మహా కుంభాభిషేకం కేంద్ర మాజీ మంత్రి డాక్టర్. టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటలకు శ్రీ శారదాపీఠం పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామి, టి. సుబ్బరామిరెడ్డి కుంభాభిషేకాన్ని ప్రారంభించారు.అంతకుముందు వీరభద్రస్వామి పూజ జరిగింది. మహాకుంభాభిషేకానికి విచ్చేసిన భక్తులచే స్వయంగా పవిత్ర జలాలు, పళ్ళరసాలతో టిఎస్సార్ అభిషేకం చేయించారు. భక్తులకు రుద్రాక్షలు, పసుపుతాళ్ళు పంపిణీ చేశారు .మధ్యాహ్నం స్వామివారి కల్యాణం, హెూమం జరిగింది.ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఏయూ అధికారులతో విద్యాశాఖ మంత్రి సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ముందుగా వర్సిటీకి విచ్చేసిన మంత్రి బొత్స సత్యనారాయణను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వాగతించి మెక్కను బహూకరించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్సు స్టీఫెన్, ఓఎస్డీ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైంస్కేల్, 28 రోజుల ఉద్యోగులు మంత్రికి తమ వినతిపత్రాలను అందజేశారు. అనంతరం ఏయూలో పనిచేస్తున్న టైం స్కేల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం, 28 రోజుల ఉద్యోగులను టైం స్కేల్ అమలు చేయడంపై ఏయూ అధికారులతో చర్చించారు. ఉద్యోగులకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సైతం తెలిపారు. ఉద్యోగులకు పర్మినెంట్, టైంస్కేల్ అమలు చేయడం వలన కలిగే అదనపు ఆర్థిక భారాన్ని అవసరమైతే తాము వర్సిటీ అంతర్గత నిధుల నుంచి భరిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హామీ ఇచ్చారు. వెంటనే మంత్రి బొత్స సత్యనారాయణ ఉన్నత విద్య మండలి వైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి,

(మిగతా 2లో)

శంకర్ ఫౌండేషన్ లో మహిళా దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఈ రోజు నాయుడు తోట లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి లో ఘనముగా నిర్వహించారు. ముఖ్య అతిథిలు శ్రీ ఆత్మకూరి కృష్ణ కుమార్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, శ్రీ ఆత్మకూరి విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, శ్రీ కే రాధా కృష్ణన్, జనరల్ మేనేజర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి చేస్తున్న సేవలను కొనియాడుతూ ఆసుపత్రి పురోభివృద్ధిలో భాగస్వాములైనందుకు అభినందించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ నస్రిన్, డాక్టర్ శిరీష, డాక్టర్ సువర్ణ, డాక్టర్ లక్ష్మి డాక్టర్ సీత లను శ్రీ కృష్ణ కుమార్, శ్రీ రాధా కృష్ణన్ సత్కరించారు. హాస్పిటల్లోని మహిళా డాక్టర్లు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భముగా ఆసుపత్రికి ఉద్యోగులను సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమములో సుమారు 200 మహిళా ఉద్యోగులు, డాక్టర్లు ఎంతో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఉద్యోగులను ఏకతాటిపై నడిపిస్తున్న జనరల్ మేనేజర్ శ్రీ రాధా కృష్ణన్ ను సీనియర్ డాక్టర్లు, మహిళా ఉద్యోగులు ఈ సందర్భముగా సత్కరించారు. ఈ సందర్భముగా అనేక సాంస్కృతిక కార్యక్రమాల తో మహిళా ఉద్యోగులు ప్రేక్షకులను ఉర్రుతలూగించారు. లక్కీడ్రాలో విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానము చేసారు. ఈకార్య క్రమాన్ని మేనేజర్ శివప్రసాద్ నిర్వహించారు. కే. బంగారు రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి ఆర్) తదితరులు పాల్గొన్నారు.



రాజ్యసభకు సుధామూర్తి.. నామినేట్ చేసిన రాష్ట్రపతి

ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు ప్రధాని నరేంద్రమోదీ 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన వెలువడటం విశేషం.

ఈ సందర్భంగా పలు రంగాల్లో సుధామూర్తి విశేష కృషిని ప్రధాని కొనియాడారు. "సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో పాటు విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారం, స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభకు నామినేట్ అవడం 'నారీశక్తి'కి బలమైన నిదర్శనం. దేశ నిర్మాణంలో మన మహిళల శక్తి సామర్థ్యాలను చాటిచెప్పడానికి చక్కటి ఉదాహరణ. ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలి" అని మోదీ ఆకాంక్షించారు.

73 ఏళ్ల సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్'కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా దేశవ్యాప్తంగా సుపరిచితమే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. పలు అనాథాశ్రయాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2006లో కేంద్రం పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

అపోలో హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం వారు ప్రత్యేక మహిళా ప్రో హెల్త్ ప్యాకేజ్ ని హెల్త్ సిటీలో నేడు ఆవిష్కరించారు.

అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం వారు నిర్వహించిన ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహిళామణులను ఆహ్వానించి జ్యోతి ప్రజ్వలించి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని , అయితే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఇంకా వెనకబడి ఉండడం విచారకరమన్నారు. వీరిని చైతన్యవంతులుగా మలి చే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. వారితోపాటు హాస్పిటల్లోని ప్రముఖ మహిళా వైద్యులు డా. సాయి రమాదేవి మరియు ఇతర మహిళా వైద్యులు, హెచ్ఆర్ హెడ్ కుమారస్వామి మరియు కార్పొరేట్ రిలేషన్స్-డీజీఎం విజయసారధి ఆధ్వర్యంలో ఈ మహిళా ప్రో హెల్త్ వెల్నెస్ ప్యాకేజిని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశి ప్రభ, పాప్సో జడ్జ్ శ్రీమతి జ ఆనంద్, జ మల్లిక రత్న కుమారి వైభవ్ జ్యువెలర్స్ అధినేత్రి, విశాఖ వ్యాలీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్, జిల్లా క్రీడా అధికారిణి జూన్లాల్కెట్ రొడ్రిగ్స్ గారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య భద్రత కోసం అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం వారు ఆవిష్కరించిన ఈ ప్యాకేజ్ ని ఈరోజు నుంచి అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని అన్నారు.

సంపూర్ణ ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

ఏయూ అధికారులతో విద్యాశాఖ మంత్రి సమీక్ష

ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామల రావులతో మాట్లాడారు. ఉద్యోగులకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని వారికి సూచించారు. విద్యశాఖ మంత్రి, ఏయూ అధికారులు తమ విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

అపోలో హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఈ ప్యాకేజ్ నందు కేన్సర్, హృదయ, కాలేయ, జీర్ణాశయ మరియు స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలతోపాటు ఆయారంగాల వైద్య నిపుణులు ప్రత్యేక కన్సల్టేషన్ అందిస్తున్నారు, ఈ ప్రత్యేక మహిళా ప్రొహెల్త్ వెల్నెస్ ప్యాకేజ్ సద్వినియోగం చేసుకోవాలని జీతో సంస్థ అధినేత్రి శ్రీమతి ప్రేరణ బైద్ గారు, ప్రముఖ ఆర్జే షర్మిల గారు, యోగ్ జైజాగ్ మ్యాగజైన్ అధినేత్రి శిల్పాంజని దంతు గారు, ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి సహనాజ్ గారు కోరారు.

ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల తో పాటు ఒరిస్సా రాష్ట్రసరిహద్దు జిల్లాల ప్రజలందరికీ అపోలో హాస్పిటల్స్, విశాఖపట్నం వారు అందిస్తున్న వైద్య సేవల పట్ల తమ సంతోషం వ్యక్తపరిచారు. కావున ఇరు రాష్ట్రాలలోని మహిళలు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రొహెల్త్ వెల్నెస్ ప్యాకేజిని వినియోగించుకోవాల్సిందిగా అందరూ కోరారు.

అపోలో హాస్పిటల్, విశాఖపట్నం లో అత్యాధునికమైన కార్డియాలజీ వైద్య విధానంతోపాటు హృదయ, మెదడు, నరాల, జీర్ణాశయ, ఆర్థో, నెఫ్రాలజీ, యూరాలజీ, మరియు అన్ని రకాల శస్త్ర చికిత్సలతో పాటు ఎమర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలను రెండు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నందుకు పక్షలు ఆనందం వ్యక్తపరిచారు.

ముఖ్యమంత్రి సభ వలన అనకాపల్లి కి ఒరిగిందేమీ లేదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామంలో జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమం వల్ల అనకాపల్లి నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు విమర్శించారు. అనకాపల్లిలో ఇచ్చిన హామీలు గురించి ఏ ఒక్క దాని గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని, చేయూత కార్యక్రమం ద్వారా బటన్ నొక్కి కార్యక్రమం పేరు చెప్పి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి వైసిపి పార్టీ సమావేశంలో జెండాలు వారి పార్టీ రంగులతో కూడిన టేబిళ, టెంటు అన్ని వైసిపి రంగులతో నింపి వేళారే తప్ప అనకాపల్లి ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. మహిళా సాధికారిక కోసం రాష్ట్రంలో 31 వేల మందికి ఒక సెంటు భూమి చొప్పున ఇచ్చామని గొప్పలు చెప్పుతూ దీని వెనుక కుట్ర కోణం ఉందని వేల కోట్లు చేతులు మారాయని పేదలకు ఇచ్చే ఇల్లు పట్టాలు పేరుతో రైతులు నుండి భూములు తక్కువ రేటుకి కొనుగోలు చేసి ప్రభుత్వం రిజిస్టర్ ఆఫీస్ లో ఉన్న రేట్లుకు కొనుగోలు చేయడం ద్వారా వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు, తాడేపల్లి ప్యాలెస్ కి ముడుపులు చేరేయని వెంకటరావు వ్యాఖ్యానించారు. పేదలకు సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వాలు ఏమీ చేయలేదని వారు మహిళలను మోసం చేశారని నిన్న జరిగిన సభలో జగన్ రెడ్డి అబద్ధాలతో వారిని నమ్మించే ప్రయత్నం చేశారని, 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్ని కులాల వారికి 122 సంక్షేమ పథకాలు అమలు చేశారని, జగన్ కి తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందని, ఇక జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ అధునీకరణ జరగలేదని, సాగునీరు ప్రాజెక్టులు పోలవరం ఎడమ కాలువ, బాబు జగ్జీవన్ రావ్ సుజల స్రవంతి ఈ రెండు వస్తే ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు విజయనగరంకు త్రాగునీరు సాగునీరు రైతాంగానికి ప్రజలకు,ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని 2019 ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి డబ్బాలు కొట్టారని, కనీసం పంట కాలవలో ఈ ఐదు సంవత్సరాలు కాలంలో జంగిల్ క్లియరెన్స్ కూడా చేయలేదని సభలు,సమావేశాల్లో అవర భగీరథుల్లాగా నేనొక్కడినే ప్రాజెక్టులు కడుతున్నానని సినిమా సెట్ల ఏర్పాట్లు చేయడం సమావేశం అనంతరం పీకి వేయడం రాష్ట్ర ప్రజలందరూ మీడియా ద్వారా చూశారని,ఇక ప్రజలను మోసం చేస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ గురించి మోసాలు చేస్తున్నారని చెప్పడం చూస్తే దెయ్యాలు వేదాలు వెల్లించిన రీతిలో ఉందని,వారి గురించి మాట్లాడే అర్హత జగన్ కి ఎక్కడుందని వెంకటరావు ప్రశ్నించారు. ఏదైనా ప్రాంతానికి ముఖ్యమంత్రి వస్తే ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తారని, కొత్త పథకాలు ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూసిన ప్రజలకు నిరాశ మిగిలిందని, ప్రజాధనం దుర్వినియోగం అయింది తప్ప అనకాపల్లి ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని వెంకటరావు మండిపడ్డారు. ఇక మంత్రి అమర్నాథ్ కు అందరూ రాతలు దేవుడు రాస్తారని నా తల రాత జగన్ రాస్తారని చెప్పిన అమర్నాథ్ కు అనకాపల్లిలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇవ్వకుండా తన గుండెల్లో పెట్టుకుంటారని జగన్ విశాలమైన గుండెల్లో గతంలో దాడి రత్నాకర్ తో పాటు అనేకమందిని పెట్టుకొని జగన్ రెడ్డి మాయలు చూసి అతను గుండెల్లో నుంచి బయటకు వచ్చేసారని వెంకటరావు ఎద్దేవా చేశారు. ప్రజలను భయపెట్టి సభలకు మహిళలను తరలించి కనీసం సొకర్యాలు కల్పించకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారని, తగిన సమయంలో తగిన రీతిలో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పామని అక్కడే తిట్టుకుంటూ వచ్చారని జగన్ రెడ్డి ఎల్లకాలం మోసం చేయలేరని సమయం ఆసన్నమైందని సైకో పాలనకు చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు అన్నారు. ఎలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు కాంత్రేగుల సత్యనారాయణ బొడ్డేడ మురళి కొణతాల కారుబాబు సెంటకోట వెంకటరమణతదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 09-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

తిథి	: బ. చతుర్దశి సా. 05.56
నక్షత్రం	: ధనిష్ట ఉ. 07.05
వర్జ్యం	: ప. 01.48 ల 03.18

దాసి గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన నాగవంశం బైపాస్ బాడ్డు అప్పలరాండ

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొనిభీమిలి నియోజకవర్గం, బోని గ్రామంలో పురాతన కాలం నుంచి ఉన్న అమరలింగేశ్వర స్వామి శివాలయంలో గ్రామ కుల పెద్దల ఆధ్వర్యంలో నాగ వంశ చైర్మన్ బొడ్డు అప్పలకొండ బొడ్డు అప్పలనాయుడు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పల నాయుడు ఎర్నింటి సన్యాసినాయుడు, బుగత ప్రకాష్, లింగు బోతు బర్రి అరుణ దంపతులు మరియు కుల పెద్దలతో జయ కరంగా పూజలు జరిపించినారు. అనంతరం మద్ది గ్రామంలో ఉన్న రామకోటి ఆశ్రమం వారు నిర్మించిన శివాలయం కూడా దర్శించి ఆశ్రమం దర్శకర్త కనకల బంగారు నాయుడు ఆధ్వర్యంలో జరిగే శివ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మేం రష్యా అధ్యక్షుడి వైపే ఉన్నాం

రష్యా-ఉక్రెయిన్ వివాదం ఇంకా సద్దుమణగలేదు. ఈ నేపథ్యంలో, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంలో భారత్ వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. ఉక్రెయిన్ వివాదంలో భారత ప్రధాని రష్యా అధ్యక్షుడికే మద్దతు తెలుపుతున్నారని పునరుద్ఘాటించారు. అయితే ఈ యుద్ధం కొనసాగాలని తాము కోరుకోవడంలేదని అన్నారు.

కొన్ని దేశాలు ఒక సమస్యను తీసుకుని దాన్నే ఎప్పుడూ ప్రస్తావిస్తూ ఉంటాయని, అలాంటి రాజకీయాల గురించి భారత్ కు బాగా తెలుసని జై శంకర్ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చాక భారత్ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని, సరిహద్దులు మార్చే ప్రయత్నాలు జరిగాయని, ఇప్పటికీ భారత భూభాగం కొంత ఆక్రమణలకు గురైందని వెల్లడించారు.

కానీ, పలుదేశాలు ఈ అంశాల గురించి మాట్లాడుకుండా, కొన్ని సూత్రాలు పాటించాలని భారత్ కు చెబుతుంటాయని జై శంకర్ విమర్శించారు. గత 80 ఏళ్లుగా జరుగుతున్నది ఇదేనని అన్నారు.

ఉక్రెయిన్ వివాదంలో భారత్ ను ప్రశ్నిస్తున్న దేశాలు గతంలో భారత్ కు అన్యాయం జరిగితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అయితే, భారత్ ఎప్పుడూ తనకు జరిగిన అన్యాయాన్ని ఇతర దేశాలకు కూడా జరగాలని కోరుకోదని స్పష్టం చేశారు.

మహిళల పాత్రలు ఆమోఘం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నేటి యాంత్రిక జీవనంలో మహిళలు అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారని సహజ యోగ ట్రస్ట్ రాష్ట్ర ప్రతినిధి పద్మావతి సింహాద్రి అన్నారు. ఈ ఒత్తిళ్ళను జయించేందుకు సహజ యోగ ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో భాగంగా బీచ్ రోడ్డు లో వైఎంసీయే వద్ద దానితో పాటుగా సీతమ్మ ధార లోని పాపా బాలిక హోమ్ లో సహజ యోగ మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సహజ యోగ ట్రస్ట్ రాష్ట్ర ప్రతినిధి పద్మావతి తో పాటుగా జాతీయ ట్రస్ట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ సుభాషిణి తదితరులు ప్రసంగించారు. నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అనేక రంగాల్లో కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నారని అన్నారు.

ప్రతి ఒత్తిడిని ఎదుర్కొని దానిని పై జయించాలంటే సహజయోగా ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు..ఈ కార్యక్రమంలో సహజ యోగ ట్రస్ట్ ప్రతినిధులు ఏపీ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ,ప్రసాద్ గారు,యువశక్తి కో ఆర్డినేటర్ యస్వంత్,రామలక్ష్మి ,గజలక్ష్మి పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తొలగింగా అరగచేస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

శనివారం 09-03-2024

భారత మహిళను ఆదర్శంగా తీసుకోవాలి

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం .. మహిళను గౌరవించాలి, ఆమె హక్కులను కాపాడాలి అంటూ ప్రపంచదేశాలన్నీ గుర్తు చేసుకునే రోజు...

మగవాళ్లూ వేదికలెక్కి మహిళను గురించి ఉపన్యాసాలు ఇచ్చే రోజు...

కానీ..నిజంగా భారతీయ సమాజానికి, భారత మహిళకు ఇవన్నీ ఎవరో గుర్తు చేయాలా? మహిళ గొప్పదనాన్ని గుర్తుచేసుకునేందుకు, ఆమె శక్తి సామర్థ్యాలను ఆమెకే గుర్తు చేసేందుకు ఒక్కరోజు అవసరమా....

కాదు.... ఇతర ప్రపంచదేశాలకు అవసరం కానీ... భారతనారీకి ఆమె గొప్పదనాన్ని ఎవరో గుర్తు చేయాల్సిన అవసరం అస్సలేదు....

స్త్రీని భోగవస్తువుగా చూస్తూ..నిన్నా మొన్నటివరకు మహిళకు ఓటు హక్కు కూడా కల్పించలేని పాశ్చాత్య దేశాలు, ఇప్పటికీ మూఢాచారాల పేరిట పరదామాటున అతివకు సంకెళ్లు వేస్తున్న ఇస్లామిక్ దేశాలు భారత మహిళ గొప్పతనాన్ని తెలుసుకోవాలి.... భారత మహిళను ఆదర్శంగా తీసుకోవాలి...

వేదకాలంనుంచీ మహిళే

కేంద్రబిందువుగా సర్వస్వంగా, సకలంగా ఉన్న భారతీయ సమాజానికి ఎవరో ఏదో చెప్పబోవడం హాస్యాస్పదమే...మహిళను గౌరవించడం, ఆమెపట్ల మర్యాదగా మెదలడం, ఆమెను కాపాడుకోవడం సహజసిద్ధమైన అలవాటుగా భారతీయ సమాజంలో ఉంది...

విదేశీదాడులు, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వల్ల ఇక్కడ కూడా మహిళ చిన్నచూపునకు గురైంది తప్ప...ఎక్కడాలేని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇక్కడున్నాయి.

రెండో శ్రేణి పౌరురాలిగా పాశ్చాత్యమహిళ...

స్వేచ్ఛ, హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాటాలు చేస్తోంది....కానీ సనాతన వేదకాలం నుంచి భరతనేలలో పుట్టిన మహిళకుఎలాంటి బంధనాలు ఆమెకు లేవు... నచ్చిన వరుడిని ఎంచుకునే స్వయంవరం ఇక్కడ పురాణకాలం నుంచీ ఉంది...కేవలం వివాహం విషయంలోనే కాదు. భారతమహిళ రాజ్యాలేలింది..వేదవేదాంగాలు అభ్యసించింది, కులవృత్తులూ చేసింది....

కళ,సాహితీరంగాల్లో రాణించింది...అలాంటి ఆదర్శమహిళలు వేలుకాదు లక్షల్లో ఉన్నారిక్కడ...

అయితే మాతృవత్ పరదారేషు అని మహిళను కీర్తించిన ఈ సమాజంలోనే ఆమెపై అఘాయిత్యాలు దుర్మార్గం.

సమాజంలో నానాటికీ దిగజారుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి...

ఇలాంటి విపరీణాలు చోటు చేసుకోవడం వెనక ప్రధాన కారణం పాశ్చాత్య పోకడలే అన్నది వాస్తవం...

పూర్తిగా మన మూలాలు మరిచి, మన సంస్కృతిని దూరం చేసుకుని విదేశీ భావదాస్యంలో కొట్టుకుపోవడమే ఇందుకు కారణం...

పాశ్చాత్య సంస్కృతి ప్రభావానికి గురైన మహిళను తనను తాను ఎంతో కోల్పోతోంది...

విచ్చలవిడితనాన్నే స్వేచ్ఛ అనుకుంటున్న పరిస్థితి. దీంతో బాధ్యతలు

మరిచి హక్కుల కోసం పరుగులు తీస్తోంది...కుటుంబ విలువల్లో పక్కనపెడుతోంది... సెంటిమెంట్లకు దూరమవుతోంది.

భారతీయ వివాహవ్యవస్థ, కుటుంబజీవనం గురించి బయటిదేశాలు గొప్పగా చెప్పుకుంటుంటే ఇక్కడ విడాకులు పెరగడం, పెళ్లి తమ ఎదుగుదలకు అడ్డు అని యువతులు భావించడం ఆందోళనకరం.

తిరిగి మన దృష్టికోణంలో... భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం కోణంలో సమాజాన్ని, మహిళను మనం చూడగలిగినప్పుడు ఇలాంటి వికృతాలు తగ్గుముఖం పడతాయి.

19 వశతాబ్దపు భారతీయ మహిళలు మిగతా మహిళలకంటే శీలవంతులు, ధర్మపరులు అని యూరోపియన్ పరిశోధకులు భావించేవారు...అయితే 21వ శతాబ్దపు భారతీయ మహిళ శీలవంతురాలు, ధర్మపరురాలే కాదు శక్తిమంతురాలు అని నిరూపించుకుంటున్నాం...

భారతనారి ఇంకా ఇంకా శక్తిమంతం అవ్వాలి.

ప్రపంచానికి దిక్సూచి మనమే అవ్వాలి.

రైల్వేశాఖ మాన్య రైల్వే,
భద్రత మరియు స్వేచ్ఛ యొక్క సంచార రోలింగ్‌స్టాక్ నిర్వహణలో మీ మద్దతుకు www.scrailwaysmp.com ద్వారా మీకు కలిగే భరోసా

బహిరంగ ఈ-టెండరు నోటీసు నెం.ద/ తి.29-టిలోకో-టిఎసిరిలో-26-2023-24, తేది : 27-02-2024తేదు సంబంధించిన

PUB/0240

పని.1వ సవరణ

టెండరు నెం. : ద/తి.29-టిలోకో-టిఎసిరిలో-26-2023-24.

టెండరు ముగింపు తేది : బి.నెం. 1 : 21-03-2024 గం. 15:00లకు.

ఈ సందర్భంగా టెండరులో పాల్గొనువారందరికీ తెలియజేయునది ఏమనగా టెండరు ముగింపు తేదీలో మార్పును గమనించండి. పై టెండరు నోటీసుకు సంబంధించి మరిన్ని అన్ని వివరములు మరియు టెండరులను తెలుసుకోవడం దయచేసి యుఆర్ఎల్ యాడ్రస్ లేకుండా యందును.

పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in". సందర్శించండి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిలోకో, విజయవాడ

బహిరంగ ఈ-టెండరు నోటీసు నెం.ద/ తి.29-టిలోకో-టిఎసిరిలో-27-2023-24, తేది:06-03-2023.

PUB/0241

దగుడు తెలియని పనిని కొరకు దగుడు సంతకం చేసినవారిని బదిలీచేయిన్ ద్వారా పంపబడు కోరుచున్నది.

క్ర.నెం.: 01 టెండరు నెం.: ద/తి.29-టిలోకో-టిఎసిరిలో-27-2023-24 పని పేరు : SW-I: బిజయవాడ డివిజన్ యందలి డివిజన్/లాన్స్ పరిధిలో ఎఆఎస్ఎం పథకం కింద పాడుబడిన కోళ్ళ (ఎస్ఎంటి), అనుపు (ఎపిటి), కాకినాడ టౌన్ (కెటిటి) స్టేషన్ల వద్ద (యూరు నెంబర్లు) పుట్ ఓవర్ బ్రిడ్జి(ఎఫ్ఓబిలు) 12 మీటర్ల వెడల్పుతో ప్రతిపాదన నిర్మాణము. SW-II: బిజయవాడ డివిజన్ యందలి డివిజన్/కొండపల్లి పరిధిలో ఎఆఎస్ఎం పథకం కింద ఒంగోలు (కెటిఎల్) స్టేషన్ వద్ద (ఒక నెంబరు) పుట్ ఓవర్ బ్రిడ్జి(ఎఫ్ఓబి) 12 మీటర్ల వెడల్పుతో ప్రతిపాదన నిర్మాణము. SW-III: బిజయవాడ డివిజన్ యందలి డివిజన్/ఖమ్మం పరిధిలో ఎఆఎస్ఎం పథకం కింద మచిలీపట్నం (ఎంటిఎం), నరసాపూర్ (ఎన్ఎస్), శ్రీకాకుళం టౌన్ (ఎకెటి), గుడివాడ (జిడిఎ) స్టేషన్ల వద్ద (ప్రాయారు నెంబర్లు) పుట్ ఓవర్ బ్రిడ్జి(ఎఫ్ఓబి)లు 12 మీటర్ల వెడల్పుతో ప్రతిపాదన నిర్మాణము. SW-IV: బిజయవాడ డివిజన్ యందలి డివిజన్/ పెంట్రల్ పరిధిలో ఎఆఎస్ఎం పథకం కింద గుంటూరు (జెఎంఎల్), బాపట్ల (బిపిఎ), తేనాలి (టుఎలీఎస్) స్టేషన్ల వద్ద (యూరు నెంబర్లు) పుట్ ఓవర్ బ్రిడ్జి(ఎఫ్ఓబి)లు 12 మీటర్ల వెడల్పుతో ప్రతిపాదన నిర్మాణము. అంచనా విలువ: (రూ.) : 60,42,341/- పూర్తి చేయు కాలము: 12(పన్నెండు) నెలలు డిటి సిస్మాలిటీ భరణపత్రము: (రూ): 1,20,900/- మూసివేయు తేది: 01-04-2024 గం. 15:00లకు

క్ర.నెం. 01- టెండరు ఫారం వెల (రూ.): లేదు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిలోకో, విజయవాడ

A0301

టెండరు షరతులు/వివరాలు/ టెండరులు, మరియు టెండరు డాక్యుమెంట్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

తెలుగు రాష్ట్రాల్లో ఆలయాలకు పోటెత్తిన భక్తులు

తెలుగు రాష్ట్రాల్లో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాల్లో పరమశివుడిని కొలుస్తూ రుద్రాభిషేకాలు చేస్తున్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర ఆలయాలకు భక్తులు వేకువ జామున నుంచే పోటెత్తారు.

శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి ఆలయంలోకి అనుమతించారు.

శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కాకినాడ జల్లా సామర్లకోటలోని శ్రీభావక్క కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణ,గ్రామీణంలో శుక్రవారంనాడు శివరాత్రి కావడంతో తెల్లవారుజామున 5 గంటల నుండి శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. యలమంచిలి పట్టణంలో పురాతన శివాలయమైన కొత్తపేట రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పురోహితులు మేకా భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామి వారికి పంచా మృత అభిషేకాలు,రాత్రి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ద్వారకానగర్ త్రినాథ స్వామి దేవాలయం, బైపాస్ లో గల సోమస్కంద స్వామి దేవాలయం, ఏటికొప్పాక లో శ్రీ కాత్యాయని సమేత ఓంకారేశ్వర స్వామి దేవాలయం, సోమలింగపాలెంలో సోమేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెంలో కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయాల్లోని ఉదయం 5 గంటల నుండి అభిషేకములు చేశారు.అన్ని ఆలయాలలో కమిటీ వారు భక్తులకు అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, తీర్థప్రసాదాలు అందజేశారు.

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన

అంబరంలో అమ్మవారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పాతనగరం బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి సహస్ర తులసీ దళార్చన నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన ఈ పూజల్లో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అమ్మవారికి త్రికాల సమయంలో నిర్వహించిన పంచామృతాభిషేకం సేవలో పది మంది పాల్గొన్నారు. ఈఓ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ తిరుమలేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇక నుంచి ప్రతి గురువారం ఉదయం జరిగే సహస్ర తులసీ దళార్చనను శనివారం నిర్వహించనున్నారు. ఈ మార్పును భక్తులు గమనించాలని ఆలయ వర్గాలు కోరాయి.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని శ్రీ నూకంబిక ఆలయం వద్ద నున్న సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. కార్య క్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి వరహ సత్యవతి ,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి నూరిబాబు, కార్పొరేటర్లు జడ్పిటిసి బూడి అనురాధ ఆర్జెడి మేడం చిన్నయి దేవి ఏఎస్ఐ మణి కుమారి నర్సీపట్నం జెడ్పీటీసీ లాయర్ కనుమ అనకాపల్లి జిల్లా ఐసిడిఎస్ 9 ప్రాజెక్ట్ ల సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, వివిధ గ్రామాల సర్పంచులు మహిళా సభ్యులు జడ్పి టిసిలు పాల్గొన్నారు. మహిళా అభి వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పిడి నే అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఈ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది నిర్వహించడం జరిగినది.పిడి ఆఫీసు సిబ్బంది, అనకాపల్లి జిల్లాలో గల బెస్ట్ వర్కర్స్ కుఅవార్డులు అందజేశారు .ఈ కార్యక్రమం కు అనకాపల్లి జిల్లాలో ఉన్న డిపార్ట్ డిపార్ట్మెంట్ వైస్ మహిళలు పాల్గొన్నారు.

ఐఐపీఈలో స్వచ్ఛభారత్ అభియాన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్).నగరంలోని ఐఐపీఈ ప్రాంగణంలో శుక్రవారంనాడు స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పరుపుభద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహాశివరాత్రి పర్వ దినం సందర్భంగా అనకాపల్లి మండలం, పిసినీకాడ లోని పంటపొలాల్లో వెలిసిన స్వయంభూ శివలింగాన్ని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కశింకోట మండలం, జోగారావు పేటలో శ్రీ దక్షిణ కాశి విశ్వేశ్వరస్వామి వారిని మరియు సోమవరం గ్రామంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ సోమలింగేశ్వరస్వామి ని ఆయన దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన శివుడుకు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

3 కాళ్ళ కుర్చీ నిలబడదు: విజయసాయిరెడ్డి

ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు కోసం టీడీపీ-జనసేన అధినేతలు ప్రత్యక్షంగా బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్న వేళ వైఎస్సార్‌సీపీ అగ్రనేత, ఎంపీ విజయసాయి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ-జనసేన కూటమిలో బీజేపీ చేరినంత మాత్రాన 2014కి, ఇప్పటికీ పెద్ద వ్యత్యాసం ఏముందని ప్రశ్నించారు. 2014-19 మధ్య కాలంలో మోసాలు, అబద్ధాలు, అమలుపరచని వాగ్దానాలను ఏపీ చవిచూసిందని అన్నారు. కొత్త ప్యాకేజీలో వస్తున్న పాత ఉత్పత్తి అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 3 కాళ్ల కుర్చీ నిలబడదని, సుస్థిర ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా హోమాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ మండపంలో శ్రీ నాగేశ్వర స్వామి వారికి అభిషేకాలు, గోపూజ, దేశరాజ శ్యామచైతన్య శర్మ ఆధ్వర్యంలో శక్తి పంచాయతన పూర్వక గణపతి, సౌర ,అంబిక, విష్ణు ,రుద్ర హోమములు ఘనంగా జరిగాయి. భక్తులచే సహస్ర దీపాలంకరణ, అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళ పాటి కృష్ణకుమార్ ఆలయ కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వ రావు. కోశాధికారి. శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పుల శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

బాలికల వసతిగృహంలో భారీ అగ్నిప్రమాదం

బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని పాటాకిన్ బాలికల హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో నాలుగేళ్ల చిన్నారి సజీవదహనమైంది. రాజీవ్‌గాంధీ ఎడ్యుకేషనల్ విజన్ జిల్లా కోఆర్డినేటర్ విజయేంద్ర వెల్లడించిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్‌లోని ఆవుపల్లి చింతకుంట గ్రామంలో బాలికల పోర్టా క్యాబిన్ (ప్రీఫ్యాబ్రికేటెడ్ పోర్టబుల్ స్ట్రక్చర్) రెసిడెన్షియల్ పాఠశాల వసతిగృహంలో దాదాపు 380 మంది బాలికలు ఉంటున్నారు. బుధవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా వసతి గృహంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భయాందోళనలకు గురైన బాలికలు బయటకు పరుగులు తీశారు. వెంటనే పాఠశాల అధికారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. కాసేపటికి అక్కడికి

నాలుగేళ్ల చిన్నారి సజీవ దహనం

చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అయితే ఈ ప్రమాదంలో లిస్సా(4) అనే బాలిక మంటల్లో చిక్కుకొని సజీవ దహనమైంది.

మృతురాలు లిస్సా పాఠశాల విద్యార్థిని కాదు. అదే హాస్టల్‌లో ఎనిమిదో తరగతి చదువుతోన్న తన అక్క ఇటీవల అమె తన స్వగ్రామం తిమ్మాపూర్ వెళ్లగా తనతో పాటు చెల్లెలు లిస్సాను తీసుకొచ్చుంది. దీంతో గత కొన్ని రోజులుగా లిస్సా అక్కతో పాటే ఉంటోంది. ఆమెను తీసుకెళ్లడానికి ఇటీవల తల్లిదండ్రులు వచ్చినా, అక్కతో కొద్ది రోజులు ఉండి వస్తానని చెప్పింది. ఇంతలో ఈ దారుణం చోటు చేసుకుంది. అప్పుడే తమతోపాటు వచ్చి ఉంటే తమ బిడ్డ ప్రాణాలతో ఉండేదని ఆ తల్లిదండ్రులు రోదించిన తీరు ప్రతిఒక్కరినీ కలచివేసింది.

కాగా తాజా ప్రమాదంలో బాలికల వసతి గృహం (పోర్టా క్యాబిన్) పూర్తిగా దగ్ధమైంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కొన్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి పోర్టా క్యాబిన్‌లను ఏర్పాటు చేస్తుంటారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రీన్ టీలో ఇది మిక్స్ చేసి తాగితే బరువు తగ్గుతారు!

నేడు చాలా మంది ప్రజలు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఊబకాయంతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులే ఇందుకు ప్రధాన కారణం.

ఊబకాయం వివిధ ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉంటుంది. ఇది మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ మరియు గుండె జబ్బుల వంటి ప్రాణాంతక సమస్యలకు త్వరగా దారి తీస్తుంది. అందుకోసం స్థూలకాయులు బరువు తగ్గేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు.

అయితే బరువు తగ్గడం అంత తేలికైన పని కాదు. గ్రీన్ టీ చాలా సంవత్సరాలుగా బరువు తగ్గడానికి ప్రసిద్ధి చెందింది. కాబట్టి, ఈ కథనంలో, గ్రీన్ టీతో పాటు ఏ ఉత్పత్తిని త్రాగాలి అనేది మీకు ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలుసుకోండి.

చురుకుగా ఉండండి నిశ్చల జీవనశైలి మీ బరువు పెరగడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కాబట్టి, ఆ జీవనశైలిని విడిచిపెట్టి, ఎల్లప్పుడూ శారీరకంగా చురుకుగా ఉండటానికి ప్రయత్నించండి. ఎందుకంటే అవి మిమ్మల్ని తాజాగా ఉంచుతాయి మరియు మీ పొట్ట చుట్టూ ఉన్న అదనపు బరువును తగ్గించడంలో సహాయపడతాయి.

బరువు తగ్గడంలో మీరు ఏమి తింటారు మరియు ఏమి త్రాగుతారు అనేవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని మీకు తెలుసా? అవును, గ్రీన్ టీ బరువు తగ్గడానికి ప్రసిద్ధి చెందింది మరియు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరూ దీనిని తీసుకుంటారు. గ్రీన్ టీని తేనెతో కలిపి తాగడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు.

గ్రీన్ టీలో రహస్య పదార్థాలు గ్రీన్ టీ బరువు తగ్గడానికి ఒక ప్రసిద్ధ పానీయంగా పరిగణించబడుతుంది. బరువు తగ్గడానికి ఇతర టీల కంటే గ్రీన్ టీ ఎందుకు ఎక్కువ ప్రజాదరణ పొందిందని ఆశ్చర్యపోతున్నారా? సమాధానం దానిలోని కాటెచిన్స్‌లో ఉంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్.

గ్రీన్ టీలో ఎపిగాల్లోకాటెచిన్ గాలెట్ అని పిలువబడే మెటాబాలిజం-బూస్టింగ్ కాటెచిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో చాలా సహాయపడుతుంది. మరొక ముఖ్యమైన పదార్థం, కెఫెన్, అందరికీ ఇష్టమైనది. ఇది మీ సాధారణ కప్పు కాఫీ కంటే తక్కువ మొత్తంలో కనుగొనబడుతుంది. కానీ, ఇది శరీర కొవ్వును కాల్చడానికి మరియు వ్యాయామ పనితీరును మెరుగుపరచడానికి బాగా పనిచేస్తుంది.

తేనె ఉత్తమమైనది మీరు మీ పానీయానికి సహజమైన తీపి ఏజెంట్ అయిన తేనెను జోడించవచ్చు. తేనెతో కూడిన గ్రీన్ టీ మీ రోజును ప్రారంభించడానికి గొప్ప మార్గం. శుద్ధి చేసిన చక్కెరకు తేనె గొప్ప ప్రత్యామ్నాయం. ఒక చెంచా కొలెస్ట్రాల్ లేని తేనె చాలా కాలం పాటు తీపి దంతాలను సంతృప్తిపరుస్తుంది. ఊబకాయంతో పోరాడడంలో తేనె పాత్రను నిరూపించే అనేక అధ్యయనాలు ఉన్నాయి.

గోరువెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం మరియు ఒక చెంచా తేనె కలిపి తాగడం వల్ల యాంటీ సెల్యులైట్ చికిత్సలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది అడిపోసైట్స్‌పై పనిచేయడం ద్వారా శరీర బరువును తగ్గిస్తుంది. శక్తి తక్కువగా ఉన్నవారు తమ పానీయాలలో తేనెను జోడించవచ్చు. ఎందుకంటే తేనె ఓర్పును మెరుగుపరుస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది.

గ్రీన్ టీ చేదు రుచిని ఎలా నివారించాలి? సాధారణంగా భారతీయులకు రుచికరమైన ఆహారపు అలవాటు ఉంటుంది. ఆహారం లేదా పానీయం వారి రుచికి నచ్చకపోతే, దానిని తీసుకోవడం ప్రశ్నార్థకం. చేదు స్వభావం కారణంగా, చాలా మంది గ్రీన్ టీని ప్రయత్నించడానికి వెనుకాడతారు. కొంతమంది దీన్ని తయారు చేయడం ద్వారా చాలా చేదు రుచిని పొందుతారు.

గ్రీన్ టీ తయారుచేసేటప్పుడు, మీరు సరిగ్గా చేయాలి. టీ ఆకులను 80 డిగ్రీల సెల్సియస్‌కు మించని నీటిలో 3 నుండి 5 నిమిషాలు ఉడకబెట్టండి మరియు సరైన మిశ్రమాన్ని పొందడానికి ఒక చెంచా తేనె జోడించండి.

బరువు తగ్గడంలో వ్యాయామం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. గ్రీన్ టీ మీ శరీరం కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది మరియు శక్తిని పెంచుతుంది. తేనె యొక్క అదనపు ప్రయోజనాలతో కూడిన గ్రీన్ టీ తీసుకోవడం మీ బరువు నిర్వహణ ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి ఒక గొప్ప మార్గం.

జీవక్రియను పెంచడం మరియు అనేక ఇతర ప్రయోజనాలను అందించడం ద్వారా, గ్రీన్ టీ మరియు తేనె కలయిక బరువు తగ్గించే ప్రయాణానికి గొప్ప పానీయం. బరువు తగ్గడమే కాకుండా, గ్రీన్ టీ మరియు తేనె రిలాక్సేషన్ నుండి రోగనిరోధక శక్తిని మరియు చర్మ కాంతిని పెంచడానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

యూరిక్ యాసిడ్ అంటే ఏంటసలు

ఆధునిక జీవన విధానంలో వివిధ రకాల ఆహారపు అలవాట్లు, జీవన శైలి కారణంగా వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, డయాబెటిస్, యూరిక్ యాసిడ్ వంటివి ఇందులో కొన్ని. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవెల్స్ పెరగడం ఇందులో ఒక వ్యాధి. ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలి..

శరీరంలో యూరిక్ యాసిడ్ అనేది ఎక్కువగా ఉండటం వల్ల పలు సమస్యలు ఉత్పన్నమౌతాయి. ముఖ్యంగా వేళ్లు, మడమలు, ఎముకలు, జాయింట్స్‌లో తీవ్రమైన నొప్పి ఉంటుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అసాధారణంగా పెరిగితే ఆ స్థితిని హైపర్ యురిసేమియా అంటారు. అసలు శరీరంలో యూరిక్ యాసిడ్ ఎందుకు పెరుగుతుంది, కారణాలేంటనేది తెలుసుకోవడం చాలా అవసరం. సకాలంలో చికిత్స తీసుకోవడం ద్వారా యూరిక్ యాసిడ్ దుష్పరిణామాల్ని నివారించవచ్చు. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడానికి ఒక కారణమంటూ ఉండదు. చాలా కారణాలుంటాయి.

మద్యం సేవించడం శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడానికి ప్రధాన కారణం. మత్తు పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి ఎప్పుడూ మంచిది కాదు. ఎందుకంటే వీటివల్ల వ్యక్తికి డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. పరిస్థితి విషమిస్తే యూరిక్ యాసిడ్ ఫిల్టరేషన్ ప్రక్రియలో ఆటంకం ఏర్పడుతుంది.

మెటబోలిక్ సిండ్రోమ్ మరో కారణంగా చెప్పవచ్చు. ఈ సమస్య సాధారణంగా అధిక బరువుతో ముడిపడి ఉంటుంది. ఈ పరిస్థితి ఉన్నప్పుడు అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ అన్ని సమస్యలుంటాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ కూడా పెరుగుతుంది. కిడ్నీల పనితీరు సరిగ్గా లేకపోయినా యూరిక్ యాసిడ్ సమస్య రావచ్చు. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. కిడ్నీ రోగాలు, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు కారణం కావచ్చు.

ఆహార పదార్థాలు అతి ముఖ్యమైన భూమిక వహిస్తాయి. తినే ఆహారంలో మాంసం ఎక్కువైతే యూరిక్ యాసిడ్ పెరిగే అవకాశాలున్నాయి. ఆర్గాన్ మాంసం, సముద్ర చేపలు ఎక్కువగా తింటే యూరిక్ యాసిడ్ పెరగవచ్చు. దీంతోపాటు ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉండే కార్న్ సిరప్ లేదా మధ్యం తీసుకున్నా యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. స్థూలకాయం కూడా యూరిక్ యాసిడ్ పెరగడానికి ముఖ్య కారణం. అధిక బరువు అనేది సాధారణంగా ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను పెంచుతుంది. ఫలితంగా కిడ్నీలో యూరిక్ యాసిడ్ సర్దన రీతిలో ఫిల్టర్ కాదు. కొన్ని రకాల మందులు కూడా యూరిక్ యాసిడ్‌ను పెంచుతాయి. అందుకే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇష్టారాజ్యంగా మందులు వాడకూడదు. వైద్యుని సలహా మేరకే తీసుకోవాలి.

మధ్యాహ్నం తిన్న తరువాత నిద్రపోయే అలవాటు ఉందా?

భోజనం చేసిన తరువాత చాలా మంది కాసేపు నిద్రపోయే అలవాటు ఉంటుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రకరకాల ఇంటి పనులు చేసి అలిసిపోతారు. ఈ కారణంగా కూడా చాలా మంది భోజనం చేసిన తరువాత నిద్రపోతారు. ఆయుర్వేదం ప్రకారం.. తిన్న వెంటనే నిద్రపోవడం సరికాదు. ఇది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది.

తిన్న వెంటనే నిద్ర పోవడం వలన శరీరంలో కొవ్వు, నీటి శాతం పెరుగుతుంది. ఇలా చేయడం వలన జీర్ణ వ్యవస్థ కూడా దెబ్బతినే అవకాశం ఉంది. జీవ క్రియ బలహీనపడుతుంది. మధుమేహం, ఊబకాయం, బరువు పెరగడం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు పెరుగుతాయి. ఆయుర్వేదం ప్రకారం.. వృద్ధులు, పిల్లలు, శారీరక శ్రమ చేసే వ్యక్తులు దాదాపు 48 నిమిషాలు నిద్రపోవచ్చు. భోజనం చేయని వారు కూడా నిద్రపోవచ్చు అని చెబుతోంది.

అయితే, భోజనం చేసిన వెంటనే పడుకోకుండా 15-20 నిమిషాలు వజ్రాసనంలో కూర్చోవాలని ఆయుర్వేదం చెబుతోంది. ఇలా చేయడం వలన ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. తద్వారా జీవక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. ఎసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. భోజనం చేసిన తర్వాత 100 అడుగులు నడవే విధంగా టార్గెట్ పెట్టుకోవాలి. అయితే, ఆహారం తిన్న తర్వాత భారీ వ్యాయామం చేయొద్దు.

ఎక్కువగా భోజనం చేయడం, ఆ వెంటనే నిద్రపోవడం ఆరోగ్యానికి చేటు చేస్తుంది. పొరపాటున కూడా ఇలా చేయొద్దు. ఈ తప్పును పదే పదే పునరావృతం చేస్తే అనేక శారీరక సమస్యలు వస్తాయి. తీవ్రమైన వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఉదయాన్నే పరగడుపున ఈ ఆహారాలు తింటే ఆరోగ్యం పదిలం

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు నిత్యం పోషకాలతో కూడిన హెల్తీ ఫుడ్ తీసుకోవాలి. ఇమ్యూనిటీ పటిష్టంగా ఉంటే దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండగలం. అందుకే ఎప్పుడూ ఆహారపు అలవాట్లు విషయంలో జాగ్రత్తలు వహించాలి. అయితే చాలామంది ఉదయం లేచినవెంటనే ఏది పడితే అది తింటుంటారు. ఇంకొంతమంది అయితే ఉదయం లేచిన తరువాత చాలా సేపటి వరకూ తినరు.

ఈ క్రమంలో రోజూ లేచిన వెంటనే ఏం తినాలి, ఏం తినకూడదనే విషయాలు తెలుసుకోవాలి. అందుకే ఉదయం లేచిన వెంటనే తినదగిన ఆహారల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. వీటిని తినడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు మీ దరి చేరవు. మరి అవేమిటంటే.

ఎండు ద్రాక్ష: ఎండు ద్రాక్షలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పుష్కలంగా ఐరన్, ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు ఉన్నాయి. రోజూ వీటిని తింటే శరీర బలహీనత దూరమవడమే కాక రక్తంలో హిమోగ్లోబిన్ కూడా పెరుగుతుంది. పరగడుపున కిస్మిస్ తినడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ రాత్రి 6 కిస్మిస్ నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున తినాలి.

బాదం: బాదంలో అధికమొత్తంలో ప్రోటీన్లు, ఫైబర్ వంటి పోషకాలుంటాయి. ఉదయం పరగడుపున వీటిని తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది బరువు తగ్గించేందుకు కూడా సహాయపడుతుంది. నానబెట్టిన బాదం పప్పులను రోజూ తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

ఎండు ఖర్జూరం: ఎండు ఖర్జూరంలో పోషకలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వీటిని రాత్రి నీళ్లలో నానబెట్టి ఉదయం లేచినవెంటనే తినడం వల్ల శరీరానికి కావల్సినంత ఐరన్ లభిస్తుంది. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. బరువు తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది.

జిడిపప్పు: జిడిపప్పు తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. ఇందులో కాపర్, ఫాస్పరస్, జింక్, ఐరన్, మాంగనీస్, సెలీనియంతో పాటు అనేక రకాల విటమిన్లు, ప్రోటీన్స్, యాంటీ యాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ మితంగా జిడిపప్పు తీసుకుంటే పోషక లోపం వల్ల వచ్చే అనేక వ్యాధులను నివారించవచ్చు. జిడిపప్పు గుండె జబ్బులను నివారిస్తుంది. రోగ నిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. జిడిపప్పులో ఉండే లుటిన్ కంటిచూపును మెరుగుపరుస్తుంది.

పరగడుపునే నిమ్మరసం నీళ్లు తాగుతున్నారా?

చాలామంది ఉదయం లేవగానే పరగడుపునే నిమ్మరసం నీళ్లు తాగుతుంటారు. దీనివల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. రోగ నిరోధక శక్తిని మెరుగుపరచడంతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, కాల్షియం, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలుంటాయి.

ఉదయం పూట నిమ్మరసం నీళ్లు తాగితే శరీరంలోని వ్యర్థాలను, టాక్సిన్స్ ను తొలగిస్తాయి.

గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని ప్రేరేపించి మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.

నిమ్మకాయలతోపాటు ఇతర సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.

ఇన్ఫెక్షన్ల నుంచి విటమిన్ సి శరీరాన్ని రక్షిస్తుంది.

శరీరంలో హార్మోన్ల ఉత్పత్తిని, వరన్ శోషణ, కొల్లాజెన్ సంశ్లేషణ లో ఉపయోగపడుతుంది.

ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉండటానికి రోజంతా హైడ్రేటగా ఉండాలంటే ప్రతి రోజూ తగినంత నీరు తాగాలి.

నిమ్మకాయలో ఉండే పెక్టిన్ ఫైబర్ తినాలి అనే కోరికలను తగ్గిస్తుంది.. దీనివల్ల సులువుగా బరువు తగ్గుతారు.

నిమ్మరసం నీరు ఆకలిని అణచివేస్తుంది. డిటాక్స్ వాటర్ జీవక్రియను మెరుగుపరుస్తుంది.

నిమ్మరసం నీళ్లు మూత్రపిండాల్లో రాళ్లను కరిగిస్తుంది. కిడ్నీలో ఖనిజాలు చేరడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. కాల్షియం ఆక్సలేట్ తో ఏర్పడే వీటికి సిట్రేట్‌ను దివ్యమైన ఔషధంలా పనిచేస్తుంది.

శరీరం pH స్థాయిలను సమతుల్యం చేయడానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు తోడ్పడుతుంది.

నిమ్మరసంలో ఉండే సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు శ్వాసను తాజాగా చేయడానికి, బ్యాక్టీరియా వల్ల వచ్చే నోటి దుర్వాసనను అరికడతాయి.

నిమ్మరసంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ ఏర్పాటును అడ్డుకుంటాయి. దీనివల్ల హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తగ్గుతుంది.

ఎర్ర తోటకూర ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుంది



ఎర్ర తోటకూర. తోటకూరల్లో రకాలున్నాయి. వాటిలో ఎర్ర తోటకూర కూడా ఒకటి. ఇందులో ఎన్నో పోషకాలున్నాయి. ఈ ఎర్ర తోటకూరలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఏమిటో తెలుసుకుందాము.

ఎర్ర తోటకూర ఫైబర్‌కి మూలం. వీటి ఆకులు నుంచి కాండం వరకూ అన్ని పోషకాలతో వుంటాయి.

ఎర్ర తోటకూర తింటుంటే పేగు ఆరోగ్యంతో పాటు కొలెస్ట్రాల్ అదుపులో వుంటుంది.

ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఎర్ర తోటకూర తింటే ఎంతో మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యానికి, అధిక రక్తపోటు అదుపునకు ఎర్ర తోటకూర తింటే మంచిది. ప్రమాదకర గొంతు క్యాన్సర్ వ్యాధి రాకుండా నిలువరించడంలో ఎర్ర తోటకూర దోహదపడుతుంది.

ఎముక పుష్టికి ఎర్ర తోటకూర ఎంతో మంచిది. సీజనల్‌గా వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు ఇది సాయపడుతుంది.

బోలెడంత కొవ్వును తెచ్చే మైసూర్ బోండా

ఒక్క మైసూర్ బోండా. ఒక్కటి తింటే చాలు 227 కేలరీలు లభిస్తాయి. కార్బోహైడ్రేట్లు 93 కేలరీలు, ప్రోటీన్లు 17 కేలరీలుంటే ఏకంగా 110 కేలరీలు కొవ్వు నుండి వస్తాయి. మైసూర్ బోండా తింటే కలిగే సమస్యలు ఏమిటో తెలుసుకుందాము. మైసూర్ బోండా అనేది మైదా పిండితో చేసిన వంటకం. మైదా పిండితో చేసిన ఏ పదార్థమైనా అది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచేస్తుంది.

మధుమేహం, గుండె సమస్యలున్న వారు అస్సలు ఈ బోండా జోలికి వెళ్లకూడదు. మైసూర్ బోండా డీప్ ఫ్రై చేయడం వల్ల మునె శోషణ పెరిగి కొవ్వు స్థాయిలు పెరుగుతాయి. మైదాపిండిలో చెడు కొవ్వు శాతం ఎక్కువగా వుంటుంది. ఫలితంగా ఎన్నో అనారోగ్య సమస్యలను తెస్తుంది.

బోండాలను తింటే బరువు పెరిగి, ఇన్సులిన్ నిరోధకత కలిసి అధిక రక్తపోటు సమస్య వచ్చేలా చేస్తాయి. మైసూర్ బోండాలను తిన్నప్పుడు కడుపులో ఏదో బండపెట్టిన ఫీలింగ్ చాలామందికి కలుగుతుంది.

మహాశివరాత్రి సందర్భంగా పలు శివాలయాలు సందర్శించిన కె.కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహాశివరాత్రి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు

24వార్డు నక్కవానిపాలెం శ్రీ శ్రీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం,26వార్డు రామకృష్ణనగర్ శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం.

ఈ కార్యక్రమంలో 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం చైర్మన్ బొడ్డెటి కిరణ్,శేషు,అమ్మాజి,పాండవ శ్రీను,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహ శివరాత్రి సందర్భంగా పలు దేవాలయాలలో నగర మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహాశివరాత్రి రోజున శివ పూజలు చేస్తే సకల పాపాలు తొలగిపోతాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం అమె పెదగంట్యాడ పడిపూరు దేవాలయం మరియు అప్పికొండ శివాలయం లలో దేవాలయాలలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అప్పికొండ శివాలయానికి 77 వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్య కుమారితో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున మహా దేవదేవుడైన శివయ్యను పూజిస్తే సకల పాపాలు తొలగిపోతాయని తెలిపారు. బోలా శంకరుడైన శివయ్యను ఆరాధించిన మనలోని ఈతి బాధలు అన్నీ తొలగిపోతాయి అన్నారు. నగర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరల తిరిగి అధికారంలోకి రావాలని, రాష్ట్ర అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

ఓలా ఎస్1 పోర్ట్‌ఫోలియోపై 25 వేల వరకు తగ్గింపు

ఈ ఆఫర్ మార్చి 31 వరకు పొడిగింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఓలా ఎలక్ట్రిక్ తన ఎస్1 స్కూటర్ పోర్ట్‌ఫోలియోపై మార్చి నెలలో రూ 25,000 వరకు తగ్గింపును ప్రకటించింది. ఈ ప్రకటన భారతదేశం వాహనరంగ విద్యుదీకరణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి, ఈవీ స్వీకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించడం లక్ష్యంగా పెట్టుకుంది.

అద్భుతమైన వెర్షన్‌లో ఇంటిగ్రేటెడ్ అంతర్గత సాంకేతికత, తయారీ సామర్థ్యాలు, ఉత్పాదక ప్రోత్సాహకాలకు అర్హతతో పాటు కంపెనీ బలమైన వ్యయ నిర్మాణం కారణంగా ఓలా తమ వాహనాలను అత్యంత సరసమైన ధరలో అందించగలుగుతుంది. ఫేమ్ II (ఫాస్టర్ అడాప్షన్ & ఎలక్ట్రిక్ వెహికల్స్ తయారీ) పథకం 2024 మార్చి 31న ముగిసే అవకాశం ఉన్నందున, ఈవీల ధరల్లో మార్పులు ఉండవచ్చు. కావున, ఓలా ఎస్1ని కొనుగోలు చేయడానికి ఇదే ఉత్తమ సమయం.

దృఢమైన, అత్యంత సరసమైన ధర కలిగిన పోర్ట్‌ఫోలియోతో, ఓలా S1 స్కూటర్‌లు ఏ సాంప్రదాయ ఐసీఈ వాహనాలతో పోల్చిన అద్భుతమైన ఎంపికగా నిలుస్తుంది మరియు సంవత్సరానికి రూ 30,000 వరకు పొదుపుకు అవకాశాన్ని ఇస్తుంది. ఇటీవల, ఓలా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ మరియు ఆటో కాంపొనెంట్ పరిశ్రమ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద డోమెస్టిక్ వాల్యూ అడిషన్(డీవీఏ) సర్టిఫికేట్‌ను పొందిన మొదటి భారతీయ 2డబ్ల్యు కంపెనీగా అవతరించింది. పీఎల్ఐ ధృవీకరణ అనేది సంస్థ నిలువైన సమీకృత ఉత్పాదక సామర్థ్యాలకు నిదర్శనం. దీనికితోడు కంపెనీ పటిష్టమైన లోకల్ సప్లై చైన్ వ్యవస్థ ప్రభుత్వ రాయితీలు కంపెనీ తమ వ్యయాలకు రీ-ఫ్యుక్టర్ చేసుకోవడని దోహదపడ్డాయి.

ఈవీ ల స్వీకరణలో అన్ని అడ్డంకులను అధిగమించే ప్రయత్నంలో, ఓలా ఎలెక్ట్రిక్ ఇటీవలే ఉత్పత్తులు, సర్వీస్, ఛార్జింగ్ నెట్‌వర్క్ మరియు బ్యాటరీ వారంటీలో అనేక కార్యక్రమాలను ప్రకటించింది. S1 X (4kWh) ప్రారంభంతో, ఓలా ఎలెక్ట్రిక్ తన పోర్ట్‌ఫోలియోను వివిధ ప్రైస్ పాయింట్లలో మరియు విభిన్న రేంజ్ అవసరాలు కలిగిన కస్టమర్‌ల కోసం ఆరు ఉత్తమ-తరగతి ఉత్పత్తులకు విస్తరించింది.

పి మోహన్ రావును జిల్లా సేవాదళ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించిన భరవాన్ సత్యసాయి సేవా సంస్థ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం: నగరంలోని అక్కయ్యపాలెం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థాన్ రైల్వే ఏరియా కమిటీ ఇన్ చార్జి పి.మోహన్ రావు జిల్లా సేవాదళ్ ఇన్ చార్జిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆ సంస్థ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు పిఆర్ ఎస్ నాయుడు హాజరై మోహన్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. దీనికి సంబంధించి, హరిహరరావును రైల్వే ఏరియా కమిటీకి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు ఈ సందర్భంగా శ్రీనాయుడు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా నిరంతరం భక్తులకు, స్వామివారి సేవలో నిమగ్నమై ఉన్నారన్నారు. మరియు పేద ప్రజలకు సేవ చేయడం బాబా ఆదేశానుసారం ఈ పదవిని పొందామని, జిల్లావ్యాప్తంగా ప్రజలకు సేవ చేసే అవకాశం భగవాన్ బాబా ద్వారా లభించిందని పి మోహన్ రావు తెలిపారు. నేను దానిని ప్రసాదంగా భావించి స్వీకరించి భగవంతునికి, ప్రజలకు నా హృదయంతో, మనస్ఫూర్తిగా సేవ చేస్తాను.

ఉమ్మడి అభ్యర్థి కొణతాల గెలుపుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలి

మాజీ మంత్రి దాడి, కొణతాల భేటీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాజీ మంత్రి జనసేన నాయకులు అనకాపల్లి తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ విజయానికి ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దాడి వీరభద్రరావు అన్నారు... శుక్రవారం గవరపాలెం లోని ఆయన నివాసానికి రామకృష్ణ విచ్చేసి విచ్చేశారు. ఈ సందర్భంగా దాడి ఆయన అంతరంగికు లందరూ రామకృష్ణ కు ఘనంగా స్వాగతం పలికారు. ఆత్మీయ పలకరింపు జరుపుకున్నారు ఈ సందర్భంగా రాజకీయ అంశాలపై ఇరువురి నేతలు చర్చించారు. వారిని కలిసిన విలేకరులతో వీరభద్రరావు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన పార్టీ విజయం చారిత్రాత్మక అవసరం అన్నారు... రాష్ట్రం అరాచక పాలన వల్ల అధోగతి పాలవుతుందన్నారు.. భూకబ్జాదారులు సంఘవిద్రోహశక్తులు పెట్రేగిపోతున్నారని అన్నారు... ఇటువంటి తరుణంలో రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ముఖ్య అనుచరుడిగా ఆయన మంత్రివర్గంలో పనిచేసిన రామకృష్ణ సమర్థవంతమైన పాత్ర పోషించారన్నారు .ఆ సమయంలో తాను శాసనమండలి ప్రతిపక్ష నేతగా వ్యవహరించాలని చెప్పారు .పొత్తులో భాగంగా కొణతాలకు టికెట్టు జనసేన నుండి రావటం జరిగిందన్నారు అందుకు అందరూ పొత్తు ధర్మాన్ని పాటించాల్సిన అవసరం అమోదించాల్సిన అవసరం ఉందన్నారు ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. రామకృష్ణ గెలుపుకు సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు. అలాగే జనసేన నేత టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ దాడి వీరభద్రరావు గారితో కాలేజ నుండి అనుబంధం ఉందన్నారు .ఆయన అధ్యాపకుడిగా ఉన్నప్పుడు ఏఎంఎ ఎల్ కాలేజిలో తాను చదువుకోవడం జరిగిందన్నారు. మా కుటుంబానికి ఆయన ఆత్మీయులు అన్నారు. అయితే రాజకీయంగా విభేదించాల్సిన పరిస్థితి నెలకొందని తిరిగి మళ్ళీ కలిసి పనిచేసే అవకాశం ఏర్పడిందని చెప్పారు.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం లక్ష్యంగా అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన సహకారం తనకు ఎంతో అవసరమన్నారు. ముందు ముందు అన్ని విషయాలు చర్చించుకుని ప్రజల్లోకి వెళ్ళటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల సత్యనారాయణ మల్ల రాజా దాడి జగన్ ప్రభాకర్ విల్లూరి రాము కాండ్రేగుల కృష్ణప్పారావు బొడ్డపాటి రాజారావు బుడ్డెద శంకరరావు కోటిపల్లి జేజ బాబు పెద్ద ఎత్తున జనసేన తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గవరపాలెం సంతబయల సందడి వాతావరణం నెలకొంది. రాజకీయ బద్ధ శత్రువులుగా ఉన్న దాడి, కొణతాల కలయిక ఎన్నికల వేళ అనకాపల్లి నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి రథ యాత్ర ఊరేగింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఓం శ్రీమాతా జై భవాని ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి రథ యాత్ర ఊరేగింపు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు శ్రీ శ్రీ సీతంరాజు సుధాకర్ గారు 35వ వార్డు కార్పొరేటర్ ఎలురి భాస్కరరావు 29వ వార్డు కార్పొరేటర్ ఉరుకుటి నారాయణరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఊరేగింపు కార్యక్రమాన్ని పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో చైర్మన్ నాయన మల్లి బాబు గారు అబ్బాయి నాయన రమేష్ ధర్మకార్త బత్తి మంగరాజు మరియు గాయత్రి విద్యా లయాల అధినేత కొనతాల శ్రీనివాస్ అలాగే 35 వ వార్డ్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో భక్తులు కూడా పాల్గొన్నారు.

వేదగిరీశ్వరర్ ఆలయ కాలనీలో శంఖం దర్శనం

తిరుక్కలుగుండ్రంలోని పురాతన వేదగిరీశ్వరర్ ఆలయ తీర్థ కొలనులో ఓ శంఖం 12 ఏళ్లకోసారి బయటకు వస్తుంది. ఈ క్రమంలో గురువారం ఒడ్డుకు చేరడంతో ఆలయం తరపున ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తిక మాసం చివరి సోమవారం రోజున కొండపై ఉండే వేదగిరీశ్వరరకు 1008 శంఖాలతో అభిషేకం జరుపుతారు. ఈ సందర్భంగా కొలనులో పుట్టిన కొత్త శంఖం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. దీనిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి వస్తుంటారు. శంఖం తీర్థ కొలనులో చివరగా 2011 సెప్టెంబర్ 1న ఒడ్డుకు వచ్చింది. శుక్రవారం శివరాత్రిని పురస్కరించుకుని కొత్త శంఖం బయటకు రావడం గమనార్హం. ఈ శంఖంతో మొత్తంగా 8 శంఖాలు ఆలయంలో ఉన్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

వందలాది మత్స్యకారుల ఆందోళన.. రోడ్డుపైనే బోటుకు నిప్పు

కొత్తపల్లి: కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలంలో మత్స్యకారుల ఆందోళన మూడో రోజుకు చేరింది. కాలుష్య పరిశ్రమల నుంచి వ్యర్థాలను విడిచిపెట్టేందుకు సముద్రంలో వేసిన పైపు లైన్లను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. యు.కొత్తపేట మండలం కోనపాపపేటలో వందలాది మత్స్యకార కుటుంబాలు కాకినాడ-అద్దరిపేట రహదారిపై బైఠాయించాయి. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

వ్యర్థాలను సముద్రంలోకి వదలడం వల్ల మత్స్య సంపద తగ్గిపోయే ప్రమాదం ఉందని.. తమ జీవనోపాధిని దెబ్బతీసే పైపు లైన్లను తక్షణమే తొలగించాలని నినాదాలు చేశారు. మూడు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బోటును తగలబెట్టి నిరసన తెలిపారు. కొందరు ఆందోళనకారులు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. స్థానికులు వారిని అడ్డుకున్నారు. రహదారిపై బైఠాయించడంతో ఇరువైపులా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

నాగ క్షేత్రంలో శివలింగాన్ని బూట్ల తో తన్నిన ఫారెస్ట్ అధికారి ని భర్తరఫ్ చేయాలి : ఆడారి కిశోర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా శివరాత్రి ఏర్పాట్లు జరుగుతున్న నాగ క్షేత్రంలో శివలింగాన్ని బూట్ కాళ్ళతో తన్నిన ఫారెస్ట్ ఉద్యోగి చిట్టిబాబు నీ తక్షణం ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేయాలని తెలుగు దేశం నాయకులు ఆడారి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాగ క్షేత్రం లో శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న అనంతరం హిందూ ధార్మిక సంఘాలు, భక్తులతో కలిసి ఆయన బీచ్ రోడ్ లో రాస్తారోకో చేపట్టారు. సందర్భంగా మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఇదే ప్రాంగణం లో ఎటువంటి అవాంతరం లేకుండా నిర్వహిస్తున్న శ్రీ వేడుకలు ఈ ఏడాది ఫారెస్ట్ అధికారులకు మింగుడు పడలేదని అన్నారు. రాత్రికి రాత్రి సంఘ విద్రోహ శక్తులతో ప్రవర్తించే అహంకార వైఖరిని ఒక సాధారణ ఆశ్రమం పై చూపించిన వ్యక్తి సంఘం లో ఉండ కూడదన్నారు. తక్షణం అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

బీజేపీ రాష్ట్ర ధార్మిక సెల్ కో కన్వీనర్ విజయ్ ఫణి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో అన్యమత శక్తులు పెట్రేగి పోతున్నాయని మండి పడ్డారు. హిందూ వ్యతిరేక ఉద్యోగులను హిందూ దేవాలయాల పైకి ఉసిగొల్పి మాట కల్లోలాలు రేకెత్తించే ప్రయత్నం కూడా కావచ్చు అని అనుమానం అన్నారు.

విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర మహ్ మందిర్ టోలి పుడిపెద్ది శర్మ మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలు కించ పరిచే వాళ్ళు ఎంతటి వాళ్ళయినా ఉపేక్షించేది లేదన్నారు. ఏ హిందూ దేవాలయానికి కైన ఇబ్బంది కల్గితే వెంటనే అందుబాటు లో ఉండి బాధితులకు అండ గా నిలబడుతున్నా మన్నారు. మహా శివ రాత్రి వేడుకలకు భంగం కల్గించిన ఫారెస్ట్ అధికారి పై వెంటనే వేటు వెయ్యాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా సెల్ కో కన్వీనర్ డి ఎస్ వర్మ, బీజేపీ నగర ఉపాధ్యక్షులు కలగట్ల సుబ్రహ్మణ్యం, అభిరామ్, వి హెచ్ పి సభ్యులు, విరాట్ హిందూ సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జోడి గుళ్ల పాలెం బీచ్ రోడ్ పై హిందూ సంఘాలు ఒక్కసారిగా రాస్తా రోకో చెయ్యడం తో భారీ సంఖ్యలో వాహనాలు. నిలిచి పోయాయి.

విశాఖ లోని ఫారెస్ట్ అధికారి మహా శివ లింగం సానపట్టా పైకి బోట్ల తో ధ్వంసం చెయ్యడం సంచలనం గామారింది. విశాఖ బీచ్ రోడ్ లోని జోడుగుళ్ల పాలెం వద్ద గల నాగ క్షేత్రంలో హిమాలయ యోగి ప్రభాకర్ జి ఏటా మహా శివరాత్రి వైభవంగా నిర్వహిస్తుంటారు.ఆ ఏర్పాట్లు లో ఉండగా గురువారం సాయంత్రం అనుమతి లేదంటూ విశాఖ ఫారెస్ట్ అధికారులు వచ్చి మొత్తం ఏర్పాట్లను ధ్వంశం చేసేశారు. ఈ క్రమంలోనే చిట్టిబాబు (హైందవేతరుడు) మహా శివలింగం శానపట్టా పైకి బూటు కాళ్ళ తో ఎక్కి తొక్కడం కాకుండా పూజా సామగ్రిని కాలితో తన్నడం భక్తులను ఆవేదనకు గురి చేసింది. మొత్తం సామగ్రిని. ప్రైవేట్ వాహనాల్లో బయటకు తరలించుకు పోయారు.

ఈ సందర్భంగా హిమాలయ యోగి ప్రభాకర్ జి మీడియా తో మాట్లాడుతూ హిందూ దేశంలో హిందువులకు స్థానం లేకుండా చేస్తున్న అధికార దురహంకారానికి భక్తులే గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంగణంలో కేవలం శివ లింగం మాత్రమే ఉంటుందని, ఎటువంటి కట్టడాలు లేవన్నారు. అయిన ఫారెస్ట్ అధికారులు వచ్చి అక్రమ కట్టడాలు ఉన్నాయని కేసులు బనాయించి తమను మనస్థాపానికి గురి చేశారన్నారు.

తెలుగు దేశం నాయకులు ఆడారి కిషోర్ కుమార్ వెంటనే నాగ క్షేత్రానికి వెళ్లి అధికారులను నిలదీయడం జరిగింది. అయితే ఈ ఉత్సవాలు ఇక్కడ చెయ్యడానికి అనుమతి లేదని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించడాన్ని కిషోర్ కుమార్ నిలదీశారు. తాము న్యాయ పరమైన చర్యలకు దిగుతామని తెలిపారు.

శుక్రవారం శివరాత్రి పూజలు ఇక్కడే చేస్తామని, హిందువుల ఉత్సవాలకు హిందువులు అనుమతి తీసుకోవాలని హుకుం జారీ చేయడం ఏంటని ప్రశ్నించారు. దీనిపై హిందూ సంఘాలు, భక్తులతో పూర్తి స్థాయి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

మీడియా కవరేజ్ కి వచ్చిన మీడియా సిబ్బంది పై దౌర్జన్యం చేసి వీడియో కెమెరా లాక్కోవడం పై ఆయన మండి పడ్డారు.

మూడు రోజులక్రితం (మార్చి 03, 2024) రోజున చిట్టిబాబు అనే ఫారెస్ట్ అధికారి కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి అక్కడ ఏర్పాటు చేసినటువంటి తాత్కాలిక పందిరిని తొలగించాడు. అంతేకాక బూట్ కాళ్లతో శివలింగం వద్దకు చేరుకుని శివుని యొక్క అలంకరణను కూడా తొలగించారు.

7 మార్చ్ 2024 గురువారం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాల కు అదే ఫారెస్ట్ అధికారి చిట్టిబాబు రెండోసారి శివరాత్రికి భక్తులు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక పందిరిలను తొలగించడానికి ప్రయత్నం చేసి శివరాత్రి ఏర్పాట్లు భగ్నం చేయడానికి పదిమంది పైగా వ్యక్తులు ను తీసుకువచ్చి భక్తులపై దౌర్జన్యం చేశాడు.

ఇక్కడ శివరాత్రి ఏర్పాట్లు చేయడానికి ఏలులేదని ఇక్కడ శివుడి పూజలు చేస్తే తాను చూస్తూ ఊరుకోబోమని తన మాట వినని పక్షంలో పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని భక్తుల్ని ప్రత్యక్షంగా బెదిరించాడు.

చాలా హాస్టల్ బిహేవ్ చేస్తూ మహా శివరాత్రి సందర్భంగా జరిగేటటువంటి ఉత్సవాలను అడ్డుకోవడానికి చాలా తీవ్ర ప్రయత్నం చేశారు.

ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులు తాము శివరాత్రి ఏర్పాట్లు చేసుకున్నామని 36 గంటలు సమయం ఇస్తే సరిపోతుందని శివరాత్రి పండుగ అయిన మరునాడు అనగా 36 గంటల తర్వాత తాము చేసుకున్న శివరాత్రి ఏర్పాట్లు తామే తొలగిస్తామని భక్తులు రాతపూర్వకంగా హామీ ఇస్తామని చెప్పినప్పటికీ అతను అంగీకరించకుండా వినిపించుకోకుండా తీవ్ర స్థాయిలో భక్తులపై విరుచుకుపడ్డాడు.

గత 30 ఏళ్లుగా జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలను ఈ సంవత్సరం చేయటానికి పిలులేదని భక్తులను బెదిరించి చట్ట విరుద్ధంగా దిగజారుడు చర్యకు నిదర్శనం అన్నారు.

ఇది హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే సాహసం చేయటం, కావాలని హిందువులను కించపరచడం వారి మనోభావాలను దెబ్బతీయటం అన్నారు.

విమానం గాల్లో ఉండగా ఊడి పడిన టైరు

అమెరికాలోని ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం గాల్లో ఉండగా దాని టైరు ఊడిపడింది. అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారిమళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. వివరాల్లోకి వెళితే..

యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777-200 విమానం గురువారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్‌లోని ఓ టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడింది. దీంతో వాహనం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

టైరు ఊడిన విషయాన్ని గుర్తించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించి లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. అందులోని ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి పంపించామని ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయంలో విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు.

బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ మోడల్‌ను డిజైన్ చేశారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

వంటగ్యాస్ సిలిండర్..ధర తగ్గింపు

దిల్లీ: మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ గుడన్యూస్ చెప్పారు. గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. తద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ ప్రకటన వెలువడడం గమనార్హం.

తాజా తగ్గింపుతో దేశ రాజధాని దిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803కి చేరనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈరోజు అర్ధరాత్రి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని తెలిపాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. అంతర్జాతీయ ధరలు దిగొచ్చిన నేపథ్యంలోనే దేశీయంగా తగ్గింపు సాధ్యమైందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పెట్రోల్, డీజిల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులేదు. గత 23 నెలలుగా అవి స్థిరంగా కొనసాగుతున్నాయి.

"ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా మా ప్రభుత్వం ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.100 తగ్గించాలని నిర్ణయించింది. దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా 'నారీశక్తి'కి ప్రయోజనం చేకూరుతుంది" అని ప్రధానమంత్రి మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. గత ఆరు నెలల్లో వంట గ్యాస్ ధరను తగ్గించడం ఇది రెండోసారి. గతేడాది ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక్కో సిలిండర్‌పై కేంద్రం రూ.200 కుదించింది. దీంతో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.1,103 నుంచి రూ.903కు దిగొచ్చింది. తాజాగా మరో రూ.100 తగ్గించటంతో అది రూ.803కు చేరింది.

"దిల్లీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద రూ.300 రాయితీ పొందుతున్న వారికి సిలిండర్ రూ.503కే లభించనుంది. మిగతావారు దీన్ని రూ.803కు పొందొచ్చు" అని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. మరోవైపు ప్రధాని అధ్యక్షతన గురువారం జేటీ అయిన కేంద్ర క్యాబినెట్.. ఉజ్వల రాయితీని 2025 మార్చి వరకు పొడిగించేందుకు అమోదం తెలిపింది. 2023 అక్టోబర్‌లోనే ప్రభుత్వం ఈ సబ్సిడీని రూ.200 నుంచి రూ.300కు పెంచింది.

ఏప్రిల్-మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. గతకొన్నేళ్లలో గణనీయంగా పెరిగిన గ్యాస్ ధరలు ఎన్నికల ప్రచారంలో కీలకాంశంగా మారనున్నాయి. 2021 జులై నుంచి 2023 ఆగస్టు మధ్య 14.2 కిలోల సిలిండర్ ధర రూ.294 పెరిగింది. ప్రతిపక్ష కాంగ్రెస్.. అధికార పార్టీపై విమర్శలకు దీన్ని అస్త్రంగా మార్చుకుంది. మరోవైపు పలు రాష్ట్రాల్లో రూ.500కే సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ దాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది.

5వ వార్డులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు మురళీనగర్ హరిత పార్క్ లో జరిగిన మరమతులు,జిమ్ బిటమ్సు మరియు నూతన బిల్డింగ్ ,మురళీనగర్ బాస్కర్ రెసిడెన్సీ దగ్గరలో బి.టి రోడ్డు ,వంశీనగర్ దగ్గర మేజర్ డ్రైన్ రక్షణ గోడలు నిర్మాణం కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం & శంకుస్థాపన కార్యక్రమాలు 50వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి, రిబ్బను కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు.ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, మహిళలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న అవతార్ మెహెర్ బాబా పుస్తక ఆవిష్కరణ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అవతార్ మెహెర్ బాబా నర్సీపట్నం రొజన్యంతో ఈనెల 10వ తేదీన 'ప్రేమిక సహవాస్' అనే ఆధ్యాత్మికత కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి పూళ్ల సత్యనారాయణ, సత్యసాయి సీతాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం పది నుంచి ఉంటుందబ్బారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి చేతుల మీదుగా 'ఆధ్యాత్మికం' పుస్తక ఆవిష్కరణ జరగనుందన్నారు. ముఖ్య అతిథిగా మెహెర్ వల్లూరి నాగేశ్వరరావు విచ్చేయనున్నారు. కే కొండలరావు, ఇతరులచే ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే అవతారుని అమృత సందేశాలు ఉంటాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4% డీఏ పెంపు

దిల్లీ: సార్వత్రిక ఎన్నికల ముంగిట మోదీ సర్కారు వివిధ వర్గాల ప్రజలకు ఊరటనిచ్చేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు 4% డీఏ/డీఆర్‌ని పెంచింది. ఈ ఏడాది జనవరి నుంచే వర్తింపజేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన మంత్రి మండలి సమావేశం ఇందుకు ఆమోదముద్ర వేసింది. తాజా నిర్ణయం వల్ల సుమారు 49.18 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68 లక్షల మంది పింఛనుదారులకు ఏడాదిలో రూ.12,869 కోట్ల అదనపు ప్రయోజనం కలుగనుంది. ఇప్పటివరకు మూల వేతనంలో 46%గా ఉన్న డీఏ ప్రస్తుత 4% పెంపుతో 50శాతానికి చేరుతుంది. అందువల్ల ఉద్యోగుల ఇంటి అద్దె భత్యాన్నీ ప్రస్తుతం ఉన్న 27%, 18% 9% నుంచి వరుసగా 30%, 20%, 10%కి పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారు. ఉద్యోగులకు లభించే వివిధ ప్రయోజనాలూ 25%మేర అదనంగా పెరగనున్నాయి. దీనివల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు/పింఛనుదారులకు మొత్తం రూ.15వేల కోట్లు, అలవెన్సుల పెంపు కారణంగా మరో రూ.9,400 కోట్ల అదనపు లబ్ధి కలుగుతుందని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రస్తుతం డీఏ 50%కి చేరినందున దాన్ని మూల వేతనంలో కలుపుతారా? అన్న ప్రశ్నకు మంత్రి బదులిస్తూ.... వేతన సవరణ సంఘం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద వంటగ్యాస్ సిలిండర్‌పై ప్రస్తుతం ఇస్తున్న రూ.300 రాయితీని మరో ఏడాది పొడిగించారు. దీనివల్ల 10.27 కోట్ల మంది లబ్ధిదారులకు ఏడాదిలో గరిష్ఠంగా 12 సిలిండర్ల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. దీనికోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.12వేల కోట్ల రాయితీ భారాన్ని భరించాల్సి ఉంటుంది.

ముడి జూట్ కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.285 మేర పెంచారు. దీంతో జూట్ కనీస మద్దతు ధర రూ.5,335కి చేరనుంది. 1.65 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతారు.

ఈశాన్య రాష్ట్రాల్లో పరిశ్రమలను ప్రోత్సహించడానికి 'ఉన్నతి-2024' పేరుతో రూ.10,037 కోట్ల పథకానికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. పదేళ్లపాటు కొనసాగే ఈ పథకాన్ని రెండు భాగాలుగా అమలు చేస్తారు. పార్ట్-ఎ కింద ప్రోత్సాహకాల రూపంలో రూ.9,737 కోట్లు, పార్ట్-బిలో సంస్థాగత ఏర్పాట్ల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేస్తారు. దీనికింద నమోదు అయిన నాలుగేళ్ల లోపు పరిశ్రమలు తమ ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంటుంది.

దేశంలో కృత్రిమ మేధ(ఏఐ) అభివృద్ధి, పరిశోధనల కోసం సమగ్ర వ్యవస్థ ఏర్పాటు చేసే దిశగా.. రూ.10,372 కోట్లతో 'ఏఐ మిషన్'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ఇది పనిచేస్తుంది. దీనిద్వారా 'ఏఐ'పై యువతకు శిక్షణ, అవిష్కరణ కేంద్రాల ఏర్పాటు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు తీసుకోనున్నారు.

గోవా శాసనసభలో షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర మంత్రి మండలి పచ్చజెండా ఊపింది. 40 స్థానాలున్న గోవా అసెంబ్లీలో ప్రస్తుతం ఎస్టీలకు రిజర్వేషన్ సీట్లు లేవు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోనున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 30వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వామి వారి రథోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులలో జరిగిన స్వామివారి రథోత్సవం ఆలయము నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండాసాగి కామాక్షమ్మ ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్పొంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మథరావు, అధ్యక్షులు వానపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి మునానవరామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పొంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి విద్యానికేతన్ ద్వితీయ వార్షికోత్సవం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, గొర్లివానిపాలెం పంచాయితీ లో స్థాపించిన శ్రీ సాయి విద్యా నికేతన్ ద్వితీయ వార్షి కోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శివ శంకర్ విచ్చేశారు. సాయి విద్యానికేతన్ వ్యవస్థాపకులు రంగారావు మరియు తదితర అతిథులు మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ చిన్న పిల్లలు చేసిన రామాయణం లో పాత్రలు, కళ్ళకు కట్టినట్లు చూపించారు. మా చిన్నతనంలో పాఠశాలలో చేసిన వివిధ కార్యక్రమాలు గుర్తుచేసుకున్నారు. శివ శంకర్ మాట్లాడుతూ పిల్లలకు కొన్ని ఉదాహరణలతో కొన్ని కథలు వాటి నీతి, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చివరిగా రంగారావు మాట్లడుతూ పాఠశాలలో వివిధ రకాలైన విద్యార్థుల అభివృద్ధికి, మనోవికాసానికి ఉపయోగపడే విధంగా విద్యార్థిని విద్యార్థులను, పరిణతి చెందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అందరినీ ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు, మరియు చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉన్నతులుగా మారడానికి చొరవ తీసుకుంటున్నారని తెలియచేస్తూ వారిని అభినందించారు. తదనంతరం సాంస్కృతిక మరియు భావనాత్మక నేపథ్యం తో విద్య యొక్క అవశ్యకత మేళకువలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైల్లో "అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సబ్ జైల్ లో గల మహిళా ఖైదీల బ్యారక్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగ జైల్ లో గల మహిళా ఖైదీలకు మహిళలు... కరుణకు ప్రతి రూపాలు " అన్న అంశముపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన నలుగురు మహిళా ఖైదీలకు ముఖ్య అతిథి, సబ్ జైల్ సూపరింటెండెంట్ వై.గణేష్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రములు అహింస మార్గ ప్రధాత మహాత్మా గాంధీస్వూర్తి పుస్తకములను బహుమతులుగ వారికి అందజేసారు.మహిళా ఖైదీలకు స్వీట్లు,పండ్లను కార్యక్రమనిర్వాహకులు బల్లా నాగభూషణం అందజేసారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిజైల్ సూపరింటెండెంట్ గణేశ్ రెడ్డి మాట్లాడుతూ మనభారత దేశం లో స్త్రీలను దేవతలుగ గౌరవిస్తారని అలాగే ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగ ఉన్న ఎంతో మంది మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిఉన్నత పదవులు అధిరోహించడం ఎంతో అభినందనీయమైన విషయమని అన్నారు.

నిర్వాహక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణము మాట్లాడుతూ ఈ నాడు రాష్ట్రములో గల జైళ్లలో సంస్కరణల లో భాగంగా మహిళా ఖైదీలకు ఎన్నో కార్యక్రమాల ద్వారా సంస్కరణలు చేపట్టి వారిలో పరివర్తనల దిశగా కృషి చేస్తున్నారని జైళ్లలో వున్న మహిళా ఖైదీలకు అక్షరాస్యత, వివిధ రకాల వృత్తుల ద్వారా వారి మార్పులు,నమాజము లో మంచిగా జీవించడానికి జైళ్ల శాఖ,అధికారులు కృషి చేస్తున్నారని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఖైదీలలో మనోవికాసం కలిగించేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి వినకోట నీలేశ్ గుప్తా కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు,కాపారపు సత్యనారాయణ, పెదిరెడ్ల సుజాత,జైల్ మహిళా పోలీసులు ఎస్.లక్ష్మి, పి.అరుణ ,జైల్ సిబ్బంది మరియుమహిళా ఖైదీలు పాల్గొన్నారు.

శివనామ స్మరణ తో మారుమోగిన శివాలయాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో పలు శివాలయాలలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామ స్మరణతో మారుమోగాయి. ఆలయ నిర్వాహకులు శివాలయాలను శివరాత్రి మహోత్సవం సందర్భంగా పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. శివపార్వతులకు ప్రత్యేక పూజలు అలంకరణలు చేశారు. తెల్లవారుజామున నుండి భక్తులు స్వామివారి దర్శించుకుని పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ధ్వజస్తంభం, జమ్మి చెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు, పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు పటిష్టమైన ఏర్పాటు చేశారు. పట్టణ సీఐ జి శంకర్రావు ఆధ్వర్యంలో ఆయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గవరపాలెం కోట ఏథి శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం,వేల్పుల వీధి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మెయిన్ రోడ్ లో ఉన్న సిద్ధి లింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. బోగలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అళ్ల నాగేశ్వరరావు, కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తాటికొండ కాంబాబు,సిద్ధి లింగేశ్వర దేవస్థానం చైర్మన్ నుదురుపాటి తాతాజి, ఈవో కీర్తి అదినారాయణ, భక్తులు పాల్గొన్నారు. ఆలయాలలో భక్తుల కోసం ఆలయ కమిటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ద్వారకా నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కంచరపాలెం డి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఇద్దరు పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ద్వారకా నగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పేర్ల భాస్కరరావు మాట్లాడుతూ, వివిధ రంగాలలో విజయపథంలో దూసుకుపోతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న మహిళ లు ప్రతి రంగంలో ప్రతిభ చాటుతున్నారు. మగవారితో పోలిస్తే ఇంట్లో, రెండు చోట్ల నిబద్ధతతో పని చేస్తూ ఉంటారు. ఆఫీసుల్లోనూ కీలకపాత్ర ఎక్కువే అని కొనియాడారు. మగవారితో పోల్చుకుంటే బైట మేనేజ్ చేయగల శక్తి సామర్థ్యం స్వతహా స్త్రీకి ఉంటుంది. ఒక గోల్డ్ రేంజ్ అవ్వాలని కష్టపడితే అది ఎంత దూరంలో ఉన్నా మనకు దగ్గర కావాల్సిందే. మనం ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఆరోగ్యం బాగాలేదని సరైన చదువు లేదని కుటుంబ బాధ్యతలు ఉన్నాయేమో ఇలా వెనకడుగు వెయ్యాల్సిన అవసరం లేదు అని మహిళలకి బోధించారు. మాజీ కార్పొరేటర్ బొట్ట ఈశ్వరమ్మ మాట్లాడుతూ, ప్రతి మహిళా చదువుకోవాలని, తద్వారా జ్ఞానాన్ని పెంచుకొని పిల్లలను సక్రమమైన పద్ధతిలో పెంచి, మంచి ప్రయోజకులను చేయాలని అన్నారు. కార్యదర్శి మాట్లాడుతూ , ద్వారక నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి సంవత్సరం కూడా ఇక్కడ చేస్తున్నాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్స్ సీనియర్ నాయకులు లయన్ కేవిన్ స్వరంత్ర కుమార్, లయన్ డి.ఎస్.సి. వెంకట్రావు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కుట్టు మిషన్లు పంపిణీకి సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కే.ఎస్.కుమార్, జి.వి.కుమార్ ధన సహాయం చేసారు.

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.అమ్మవారి దర్శించుకున్న ఆలయం నిర్వాహ కులు కాంట్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, కొణతాల సంతోష అప్పారావు నాయుడు, కొణతాల మురళీకృష్ణ, పాలిమేర శ్రీను, హాయ్ కాంట్రేగుల కుమార్ రాజా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతల పండుగలు

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని ఒడ్డిదింతల కళ్లాలు,కొల్లి కళ్లాలు, తగరంపూడి కళ్లాలలో ఏర్పాటు చేసిన పేరంటాలు తీర్థ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహోత్సవాల సందర్భంగా అన్న సమారాధన, మహిళల కోలాటం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ పండుగ ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సియం బూడి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎడ్ల పందాల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన వెంట వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరరావు ఉన్నారు.

ముస్లింలకు అసెంబ్లీ టిక్కెట్‌సు కేటాయించాలని ముస్లిం మత పెద్దల డిమాండ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గ అసెంబ్లీ సీటును ముస్లింలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో ముస్లింలు ఆందోళన చేపట్టారు. శుక్రవారం జుమా నమాజ్ అనంతరం వన్ టౌన్ ఏరియా చంగల్ రావు పేట లోని జామియా మసీదు, అల్లిపురం లోని మస్జిద్ ఏ ఫిర్దౌస్ వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో ప్రదర్శన నిర్వహించారు. ముస్లింల కు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ ఏ ఫిర్దౌస్ కమిటీ అధ్యక్షుడు మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ విశాఖ జిల్లా జనాభాలో రెండో స్థానంలో ఉన్న ముస్లింల కు చట్టసభలలో సరైన ప్రాతినిధ్యం ప్రధాన రాజకీయ పార్టీలు కల్పించక పోవడం దారుణమని విమర్శించారు. ముస్లింల సమస్యల పరిష్కరం కోసం విశాఖ దక్షిణ నియోజకవర్గ అసెంబ్లీ సీటు ముస్లింలకు ప్రధాన రాజకీయ పార్టీలు కేటాయించలని డిమాండ్ చేశారు. జామియా మసీదు ప్రెసిడెంట్ అక్బర్ మాట్లాడుతూ దక్షిణ నియోజక వర్గంలో 25 వేల ముస్లిం ఓటర్లు వున్నారు అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు టికెట్ ఇవ్వకుంటే, ముస్లిం నేతలు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీచేస్తారని తెలిపారు.

ఓం నమః శివాయ.....

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో రాంబిల్లి, లాలం కోదూరు, గోవిందపాలెం, కొత్తపట్నం గ్రామాల్లో శివరాత్రి పర్వదినం కావడంతో శివాలయాలన్నీ ముస్తాబు చేశారు. ముఖ్యంగా పంచదార్ల గ్రామంలో చారిత్రక విశిష్ట కల ధర్మ లింగేశ్వర స్వామి వారి ఆలయం అతి ప్రాచీన శైవక్షేత్రం కావడంతో మంగళవారం తెల్లవారుజాము నుండే ఈ ఆలయ ప్రదేశంలో ఎల్లవేళలా భూగర్భం నుంచి పైకి వచ్చే ఐదు నీటి ధారలలో (పంచ ధారలు) భక్తులు స్నానమాచరించి శివాలయంలో శివలింగాన్ని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొందారు. పూజారుల వేద మంత్రోచ్చరణల నడుమ శివలింగాంకి అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి వారిని,అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్నటువంటి బోగలింగేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో రాంబిల్లి మండల జనసేన అధ్యక్షులు పప్పల నూకన్నదొర,పార్టీ నాయకులు, జనసైనికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి దర్శనమనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మధురవాడలో రాయపాటి ఓవర్సీస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ప్రారంభం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మధురవాడలో విదేశాలకువెళ్లే విద్యార్థులకు సంబంధించిన రాయపాటి ఓవర్సీస్ కన్సల్టెన్సీని బీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ , మాజీ శాసన మండలి సభ్యులు రాయపాటి శ్రీనివాస రావు వైఎస్సార్సీపీ రాష్ట్ర యూత్ సెక్రెటరీ చెట్టి వినయ్ ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా బీమిలి నియోజకవర్గ జనసేన నియోజర్జ్ పంచకర్ల సందీప్ మాట్లాడుతూ గతంలో ఈ సంస్థ మీద గుంటూరు నుంచి 500 మందికి పైగా విద్యార్థులు విదేశాలకు వెళ్లడం జరిగిందని అలాంటి ఈ సంస్థ మా ఈ ఏరియాలో పెట్టడం మా ఏరియా ప్రజలకు విద్యార్థులకు శుభసూచకమని అన్నారు గుంటూరులో ఇతర ఏరియాలలో ఎలా ఐతే సేవలు అందిస్తుంటో అదే విధంగా మధురవాడలో కూడా సేవలు అందించాలని మనస్సూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు మాజీ శాసనమండలి సభ్యులు రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే విద్యార్థులకు అడ్మిషన్ ఫీస్ ప్రాసెస్ తో పాటు భారీ లోన్సు ఇప్పించి గడిచిన విద్యా సంవత్సరం ముందుగా విద్యార్థులకు అందజేసి పేద విద్యార్థులు ఇతర దేశాలు వెళ్ళడానికి ఈ సంస్థ ఉపయోగపడటం చాలా ఆనందంగావుందని అన్నారు ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ రాయపాటి అమృతరావు యాగంటి రాఘవేంద్ర గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ చైర్మన్ కురాకుల భరత్ మాట్లాడుతూ గతంలో ఏర్పాటై గుంటూరు విజయవాడ చిలకలూరిపేట లలో ఏ విధంగా అయితే విద్యార్థులకి విదేశాలకి వెళ్ళడానికి ఏ రకమైన సేవలు అయితే అందించామో అదే తరహాలో ఈ సంస్థ ద్వారా కూడా తమ సేవలందిస్తామని అన్నారు ముఖ్యంగా హెచ్ డ్ ఎఫ్ సి క్రెడిల్ ద్వారా ఇతర బ్యాంకుల ద్వారా లోన్సు అందజేయడానికి గాను తీవ్ర కృషి చేస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమములో సంస్థ డైరెక్టర్ శామ్యూల్ డి జయసూర్య హెచ్ డి ఎఫ్ సి క్రెడిల్ సేల్స్ మేనేజర్ కిషోర్ పాల్గొన్నారు.

రోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసా చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గురువారం పచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన రోగులకు ఆదేరోజు కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చెక్కులను పంపిణీ చేశారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రిని కలిసిన వ్యాధి గ్రస్తులకు ఆయన ఇచ్చిన భరోసా ననుసరించి చెక్కుల పంపిణీ జరిగింది. మధ్యాహ్నం తమ దీనస్థితిని ముఖ్యమంత్రికి చెప్పుకోగా ఒక పూటలో రోగులను, వారి వైద్య పరీక్షలను బట్టి అవసరమైన మొత్తాన్ని రాత్రికి కలెక్టరు చేతులమీదుగా చెక్కు అందుకోవడం వారిని ఆశ్చర్యపరికితులను చేసింది. సి.యం. భరోసా ఇచ్చిన 22 మందిలో17 మందికి చెక్కులు అందజేశారు. వారిలో కశింకోటకు చెందిన పి.బాలాజి,అనకాపల్లికి చెందిన పి.వెంకట సూరయ్య, పిసినికాడకు చెందిన మళ్ల సాయికిరణ్, విశాఖపట్నానికి చెందిన జోయా మహమ్మద్, పాయకరావు పేటకు చెందిన ఆర్.టి.వై. దుర్గాకుమార్, రోలుగుంటకు మండలానికి చెందిన బి.పూర్ణేష్, మునగపాక మండలానికి చెందిన ఆర్.గాయత్రి, ఎస్.రాయవరం మండలానికి చెందిన ఎమ్.సోమేష్, విజయనగరానికి చెందిన ఎమ్.చైతన్యుడు, బి.శాశ్వెక్, రావికమతానికి చెందిన పి.మహేష్, తాడేపల్లిగూడేనికి చెందిన బి.శ్రీనివాస్, ఎలమంచిలికి చెందిన కె.చరణ్, కశింకోటకు చెందిన పి.బాలాజి, రాంబిల్లి మండలానికి చెందిన ఆర్. రాము,గుంటూరు జిల్లాకు చెందిన జి.నీలిమ, ఎస్.రాయవరం మండలానికి చెందిన పి.గంగలక్ష్మి వున్నారు. వీరికి రూ.లక్ష నుండి రూ.5 లక్షల వరకు చెక్కులు మొత్తం కలిపి రూ.22 లక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, డి.యం.అండ్ హెచ్.వో. డాక్టర్ ఏ హేమంత్, డి.ఆర్.డి.ఏ. పి.డి. శచీదేవి తదితరులు పాల్గొన్నారు.

బ్రాండ్ అంబాసిడర్ నియోగితారతో 'రన్ ఐసా కి బస్ నా చలేగా' అంటూ తిమ్మ మొట్టమొదటి ప్రీచారాన్ని ప్రారంభించిన స్టైన్

ఇండియా, (విశాఖ సమాచారమ్): సాటిలేని మామిడి అనుభవం అందించటంతో పాటుగా వినియోగదారులను ఆకర్షించే ప్రయత్నంలో, స్టైన్, తమ నూతన బ్రాండ్ అంబాసిడర్ మరియు లేడీ సూపర్‌స్టార్, నయనతారతో తమ మొట్టమొదటి ప్రచారాన్ని ఈరోజు ప్రారంభించింది. మంత్రముగ్ధులను చేసే ఈ వేసవి ప్రచారం, 'రన్ ఐసా కి బస్ నా చలేగా' ద్వారా అప్పుడు వదులుకోలేనట్టి మామిడి కోరికలను తీర్చడానికి అత్యుత్తమ సహచరుడిగా స్టైన్ స్థానాన్ని పటిలపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆకట్టుకునే ఈ టివిసి ద్వారా, ఇది స్టైన్ యొక్క వదులుకోలేని ఆకర్షణను నొక్కి చెబుతుంది, ప్రామాణికమైన మామిడి రుచుల అనుభవంతో సమానమైన దాని సౌకార్యతను వెల్లడిస్తుంది. ఈ ప్రచారంతో, ఈ బ్రాండ్ మార్కెట్‌లలో నయనతార యొక్క విస్తృత ఆకర్షణను ఉపయోగించుకోవడం ద్వారా దక్షిణ భారతదేశంలోని వినియోగదారులతో దాని అనుబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంది.

ఒక ఈవెంట్‌కి బయలుదేరడానికి సిద్ధమవుతున్న నయనతార , చక్కగా అలంకరించుకుని ఉంటుంది, ఆమె చూపు అద్దంపై ఉంచడంతో టివిసి ప్రారంభమవుతుంది. ఆమె బయటకు వెళ్లాలని నిర్ణయించుకున్నప్పుడు, మామిడి పండ్లు మరియు మెరుస్తున్న స్టైన్ సీసాల ఆకర్షణీయమైన ప్రదర్శన ఆమె దృష్టిని ఆకర్షించింది. మనోహరమైన చిరునవ్వుతో, ఆమె ఒక సీసాని పట్టుకుని, అపరిమితమైన ఆనందంతో మునిగిపోతుంది. గజిబిజిగా రసాలు ఆమె చేతుల్లోకి ప్రవహిస్తున్నప్పటికీ, నయనతార ఎలాంటి సంకోచం లేకుండా స్టైన్ యొక్క రసవంతమైన రుచిని ఆస్వాదిస్తూ , నిజమైన మామిడి అనుభవాలతో పూర్తిగా లీనమై పోతుంది. అంతలో , ఆమె స్నేహితులు ఆమెకు ఈవెంట్‌ను గుర్తు చేయడానికి కాల్ చేస్తారు, కానీ వారు కూడా మంత్రముగ్ధులను చేసే సన్నివేశానికి ఆకర్షితులయ్యారు.

చిత్రకళాకారునికి రోటరీ సత్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భమిడిపాటి శేషగిరిరావు వృత్తిరీత్యా ఆయన అధ్యాపకుడు డైట్ కళాశాలలో అధ్యాపక వృత్తిలో ప్రాజెక్టులతో పాటుగా తీరిక సమయాలలో చిత్రలేఖనం తన హాబీ గా చిత్రాలు గీసి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన శివపార్వతుల చిత్రాన్ని గీసి తన భక్తిని చాటుకున్నారు. శేషగిరిరావు లోని ప్రతిభను గుర్తించి కాకినాడ రోటరీ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు.

శ్రీమతి విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 33 వ వార్డు వెంకటేశ్వర మిట్టమీద 33 వ వార్డ్ క్లస్టర్ ఇన్చార్జ్ , టిడిపి రాష్ట్ర టీసీ గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు శ్రీమతి విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశాఖ తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి హాజరై మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మార్చి 8 సంవత్సరం 1914 నుంచి 110 సంవత్సరాలుగా మహిళా దినోత్సవం చేసుకుంటున్నారన్నారు . అస్తిలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ గారి కే దక్కిందని అన్నారు.గత ప్రభుత్వాలు బీసీలకు 34% రిజర్వేషన్ ఇస్తే ,ఇప్పుడున్న వైయస్సార్ ప్రభుత్వం వాళ్ల నాయకుడితో హైకోర్టులో పిటిషన్ వేయించి ,24% బీసీలకు చెందేలా కోర్టు తీర్పును అనుసరించి ఎలక్షన్ కు వెళ్ళేటట్లు చెయ్యడం బహు విచారకరమని అన్నారు .దీనిమీద ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లకపోవడం, అన్యాయమన్నారు.ఈ ప్రభుత్వం బీసీలను అణగదొక్కాలని కృతనిశ్చయంతో ఉందని విల్లూరి చక్రవర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కేకును కట్ చేసి మరియు స్వీట్లు పంచుకొని ఒకరినొకరు తినిపించుకొని మహిళలు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలోశ్రీ వెంకట గౌరీ సంఘ మహిళలు తెలుగు మహిళలు ఎస్ మాధవి,జి సత్యవి మీనాక్షి,ఎల్ దుర్గా,అంజలి,జ్యోతి శ్యామల,గంగాభవాని రాధా, వెంకటలక్ష్మి, ఉమా,సంతోషి,అత్యధిక శాతం మహిళలు పాల్గొన్నారు.

సింహాచలం అభివృద్ధికి రూ.54.4 కోట్ల కేంద్ర నిధులు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వ పథకం 'ప్రసాద్' నిధులతో సింహాచలం దేవస్థానంలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు , స్వదేశ్ దర్శన్ 2.O పథకాల్లో భాగంగా బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పన కు చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు జమ్ము కాశ్మీర్ నుండి వర్చువల్ విధానంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి 'ప్రసాద్' (పిలిగ్రిమేజ్ రిజువినేషన్ అండ్ స్పిరిట్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్) అనే పథకానికి రూపకల్పన చేసింది. అందులో భాగంగానే సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం పరిధిలో రూ.54.4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక సింహాచల క్షేత్ర ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు భాగస్వాములై నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహాచలం క్షేత్రాన్ని తిరుపతి స్థాయిలో అభివృద్ధికి చేయుటకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి ప్రధాని మోడీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వంగా ప్రజలకు అందించాలని అన్నారు. సింహాచలం దేవస్థానం పుణ్యక్షేత్రానికి ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు ఒరిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుంటారని తెలిపారు. సింహాచల క్షేత్ర వైభవం దేశవ్యాప్తం కావాలని, అందుకు అధికారులందరూ చిత్త శుద్ధితో పనిచేసి నిధులను సద్వినియోగం చేసుకుని ఏల్లినంత త్వరగా ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.

బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పివివిన్ మాధవ్ మాట్లాడుతూ దేశంలో అన్ని పుణ్యక్షేత్రాలు కలిపే విధంగా ఆధ్యాత్మిక వైభవం పెంపొందించే దిశగా మంచి సంకల్పంతో ప్రధాన మోడీ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు. దేశంలో ఉన్న అన్ని పుణ్యక్షేత్రాలు తమ పూర్వ వైభవాన్ని సంతరించుకోవడానికి చేస్తున్న చర్యలు ప్రసాద పథకంలో భాగంగా తీసుకుంటున్న చర్యలు వలన ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు.

'ప్రసాద్' పథకం రూ.54.4 కోట్ల కేంద్ర నిధులతో సింహాచల క్షేత్రంలో వివిధ అభివృద్ధి పనులు చేయనున్నారు. కొండ దిగువున యాత్రికులకు వసతి సౌకర్యాలు , కొత్త ఘాట్ రోడ్డు వద్ద నాలుగు బస్ షెల్టర్లు, కనీస సౌకర్యాలు, ఫుడ్ కోర్టులు, టూ, ఫోర్ వీలర్ పార్కింగ్, హరిత వనాలు, ఫ్యూపాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. మెట్ల మార్గంలో 1200 మెట్లు మెరుగు పరచనున్నారు. మెట్ల మార్గం వెంట నీడ ఏర్పాట్లు , మంచి నీటి సౌకర్యం, ఎటీఎంలు ఏర్పాటు చేయనున్నారు. కొండ పై భాగంలో కుళ్ళ కాంప్లెక్స్ , దర్శనం కోసం వేచి ఉండే గదులు (జంగ్లీ) , బహుళ అంతస్తుల పార్కింగ్ భవనం, యాత్రికుల సమావార కేంద్రం, ఫుడ్ కోర్టులు, 500 మంది కూర్చునేందుకు వీలుగా యాంఫీ థియేటర్, సోలార్ పవర్ ప్లాంట్ , కోల్డ్ స్టోరేజ్ గదులు, ఆధునిక వసతులతో పంటశాల, బ్యాగేజ్ స్క్రీనింగ్ యంత్రాలు, ఎలక్ట్రికల్ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేయనున్నారు.

అదేవిధంగా స్వదేశ్ దర్శన్ 2.O పథకాల్లో భాగంగా బొర్రా గుహలు అదనపు సదుపాయాల కల్పనకు రూ.30 కోట్ల రూపాయల కేంద్ర నిధులతో పనులు చేయనున్నారు. ప్రధానంగా బొర్రా గుహల ప్రధాన ప్రవేశం, పార్కింగ్, టాయిలెట్ బ్లాక్ లు, వీధుల అభివృద్ధి చేయనున్నారు. గుహల వద్ద బయట యాత్రికులు వేచి ఉండే హాల్స్, గుహ మార్గం అభివృద్ధి, ఫుడ్ ప్లాజా లు ఏర్పాటు చేయనున్నారు. గుహల లోపల పూర్తి స్థాయిలో మార్పులు , లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం చైర్మన్ పరప్రసాద్ రెడ్డి, రాధా కత్యల్ జస్టిస్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, ఎంపీపీ జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఏపీ టూరిజం చీఫ్ ఇంజినీర్ సి ఎస్ ఎస్ మూర్తి , అసిస్టెంట్ డైరెక్టర్ శత్రుపాత దత్త, సింహాచలం ఈవో శ్రీనివాస్ మూర్తి, టూరిజం ప్రాంతీయ సంచాలకులు రమణ, ట్రావెల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ మోహన్, పైల్ డైరెక్టర్ కాకి విశ్వనాథరాజు, అర్బిన్ భీమిలి భాస్కర్ రెడ్డి, ధర్మ కర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "మహిళలకు సాధికారతతో పాటు దేశానికి సాధికారత కల్పించాలని విశాఖ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ పద్మ ప్రసంగించారు. విశాఖపట్నంలోని ద్వారకానగర్ బ్రాంచ్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. దీనికి అరుణ పద్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేస్తున్న కృషి మహిళా దినోత్సవం రోజునే కాకుండా అన్ని రోజులు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి వారి పూర్తి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కొనసాగుతున్న ప్రయత్నాల అవసరాన్ని నొక్కి చెప్పడం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతగా పేర్కొన్నారు. ప్రస్తుతం దేశాభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు సైతం సమాన పాత్ర పోషిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. మహిళల కోసం స్టార్టప్‌లలో చాలా స్కోప్ ఉందని వారంతా ఈ అవకాశాలను అన్వేషించాలని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించినందుకు భారత ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. "మహిళలు సాస్టైటీకి నిజమైన వాస్తుశిల్పులు" అని సెంట్రల్ మేనేజర్ వరద రవి కుమార్ తన ప్రారంభ ప్రసంగంలో పేర్కొన్నారు. మహిళా సాధికారత అంటే కేవలం నాయకత్వ స్థానాల్లో మహిళల సంఖ్యను పెంచడం లేదా విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావడం మాత్రమే కాదని ఆయన అభిప్రాయపడ్డారు.రానున్న రోజుల్లో మరింత కలుపుకొని న్యాయమైన సమాజాన్ని సృష్టించడం కోసం గుర్తించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా గృహిణులు, ఉద్యోగస్తులు, విద్యార్థినులకు సాఫ్ట్‌వేర్ కోర్సులపై మిలీనియం అద్భుతమైన రాయితీలను అందజేస్తామని ఆయన ప్రకటించారు. ఆసక్తి గల అభ్యర్థులు అవకాశాన్ని పొందేందుకు ఎం.ఎస్.ఎస్. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రపంచాన్ని ప్రకాశవంతంగా మార్చినందుకు మహిళలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిలీనియం సాఫ్ట్వేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన టిడ్కో ఛైర్మన్ జమ్మాన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఈరోజు ఏ.పి.టిడ్కో ఛైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేస్తూ టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులతో కలిసి కేక్ కటింగ్ చేస్తూ వారిని సత్కరించడం జరిగింది.

అనంతరం నేడు ప్రపంచములో అన్ని రంగాలలో మహిళలు ముందజలో ఉండి విశేష ప్రతిభ కనుబరుస్తున్నారని వారికి తెలియజేయడం జరిగింది, నేటి సమాజంలో పురుషులు కంటే మహిళలు ఆర్థిక రంగాలలో ఎక్కువ ప్రతిభ చూపించడం జరుగుతుందని గుర్తు చెయ్యడం జరిగింది.

అదే విధముగా మన రాష్ట్రములో కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు కూడా పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగముగా ఎక్కువ శాతం మహిళలు పేరిటనే ఇళ్ళు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగముగా ఏ.పి.టిడ్కో ద్వారా సుమారుగా 10 లక్షలు విలువైన ఆస్తిని రిజిస్ట్రేషన్ ఫీజ్ లేకుండా ఉచితముగా వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భారతదేశము లో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధముగా ఇళ్ళ నిర్మాణము ఆంధ్రప్రదేశ్ లో జరుగుతుందని మహిళకు తెలియజేయడం జరిగింది.

భవిష్యత్ లో ప్రభుత్వము తరుపున ఏటువంటి సహాయం కావాల్సినను నేరుగా వచ్చి నాకు సమస్యను తెలియజేసిన తగు సమస్యను పరిష్కరించేందుకు ఒక సోదరుడిగా ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

టిడ్కో గృహాలు కేవలం నివాస గృహాలు లాగా కాకుండా ఉపాధి కేంద్రాలు గా వేలుగొందాలని వాటికి అవసరం ఐన శిక్షణ ఆర్థిక సహాయం ప్రభుత్వం ప్రతి ఎస్ ఎల్ ఫ గ్రూప్ నకు 50000 వేలు ఆర్థిక సహకారం అందిస్తుందని వాటిని ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని పేటికొరకు ప్రభుత్వం నుండి తాను వ్యక్తిగతంగా సహకారం అందిస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయా వార్డ్ ప్రజలు , పెద్ద ఎత్తున టిడ్కో లబ్ధిదారులు, స్థానిక కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఈ ఏడాదిలో అనకాపల్లిలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): క్రీడలకు సాంస్కృతిక కార్యక్రమాలకు పెట్టింది పేరు అనకాపల్లిదిబ్బవీది కొబ్బరితోట అని స్థానిక ఆదివారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ అన్నారు. స్థానిక గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోటలో అనకాపల్లి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురు శుక్రవారాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్తరాంధ్రస్థాయి వాలీబాల్ పోటీలను ముఖ్య అతిథి రఘునాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ఎంతోవ్యయ ప్రయాసలతోకూడుకున్నదని అన్నారు. క్రీడాకారుల కోరిక మేరకుఈ ఏడాదిలో రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించేందుకు తన వంతు పూర్తి సహకారం అందజేస్తామని ప్రకటించారు. అనకాపల్లిలో వాలీబాల్ క్రీడాకారులు అనేకమంది మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని, వారిని స్ఫూర్తిగా యువకులు క్రీడలపట్ల దృష్టి సారించాలని సూచించారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. గౌరవ అతిథి కార్పొరేటర్ పీ లా లక్ష్మీ శౌజన్య మాట్లాడుతూ అనకాపల్లి క్రీడలకు ప్రసిద్ధి చెందిందని క్రీడల నిర్వహణకు జీవీఎంసీ తరపున తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గతంలో కొబ్బరి తోటలో ప్రహరీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరగని జీవీఎంసీ తరపున తప్పకుండా అది కార్యరూపం దాల్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడల నిర్వహణకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ డి గ్రూప్ అధినేత కాంత్రేగుల శ్రీరామ్, సామాజిక వేత్త గంటి రవి కుమార్, జార్జి క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణ, పోటీల నిర్వహకులు ఎల్లపు గోవిందా బుద్ధ శివ, పెంటకోట చిన్న విలూరి ప్రసాద్, కేవిం నాయుడు ఆళ్ల సంతోష్, ఎల్లపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పోటీలకు రెఫరీల్ గా, గిరి మోహనావు వ్యవహరించారు. రెండు రోజులు పాటు జరుగుతున్న ఈ వాలీబాల్ పోటీలు ఉత్సాహ భరితంగా సాగుతున్నాయి. ఫ్లడ్ లైట్స్ లో జరుగుతున్న ఈ పోటీలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు తరలివచ్చారు.

కారులో కోతుల్నితరలిస్తుండగా పట్టుకున్న అటవీ శాఖాఅధికారులు

అరుదైన వన్యప్రాణులిల్లి ప్రశాంతంగా బతకనివ్వడం లేదు క్రూరులు. ఏనుగులు, పెద్ద పులులు, దుప్పులు వంటి వాటిని చంపి.. వాటి దంతాలు, చర్మాలు, గోర్లు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అరుదైన నక్షత్ర తాబేళ్లు, రెండు తలల పాములు వంటి వాటిని కనిపిస్తే.. కలిసి వస్తుందని మూఢ నమ్మకాలతో ఇళ్లలో బంధిస్తున్నారు. ఇంకొన్ని అరుదైన జాతులు జీవుల్ని విమానాల్లో, రోడ్డు మార్గాల్లో బోర్డర్స్ దాటించేస్తున్నారు. తాజాగా శ్రీకాకుళం జిల్లాలో అరుదైన విదేశి కోతుల్ని ఫారెస్ట్ డిపార్టుమెంట్ వారు స్వాధీనం చేసుకున్నారు. 2 విదేశి కోతుల్ని అక్రమ రవాణా చేస్తున్న ముఖేష్‌రామ్, సొరభ్ మండల్, ధనుంజయ్ సింగ్‌లను అదుపులోకి తీసుకున్నారు. కోతుల్ని అస్సాం నుంచి కోల్‌కతా మీదుగా చెన్నైకు తరలిస్తున్నట్లు అటవీశాఖ సిబ్బంది తెలిపారు.

కారులో కోతుల్ని తరలిస్తుండగా.. ఇచ్ఛాపురం చెక్ పోస్టు దగ్గర శ్రీకాకుళం అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేయగా కోతులను గుర్తించారు. వాటి గురించి ప్రశ్నించగా.. పొంతనలేని సమాధానాలు చెప్పడంతో.. ముగ్గురిని అదుపులోకి తీసుకుని.. ఇచ్ఛాపురం కోర్టుకు తరలించారు. కారును సీజ్ చేసి, కోతులను జంతు వైద్యుల సంరక్షణలో ఉంచారు.

కాగా స్వాధీనం చేసుకున్న కోతులు దక్షిణాఫ్రికాలోని ఉగాండా అటవీ జాతి సంతతికి చెందినవిగా చెబుతున్నారు. అవి 2 అరుదైన ఎల్ హొస్ట్ ఆడ, మగ కోతులుగా నిర్ధారించారు. ఈ కోతులు కాశీబుగ్గ అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో ఉంచారు. వాటిని తరలించేందుకు యత్నించిన వారిపై వన్య ప్రాణుల సంరక్షణ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామంటున్నారు. ఉన్నతాధికారులతో చర్చించిన తర్వాత ఆ కోతుల్ని ఏం చేయాలన్న అంశంపై స్పష్టత ఇస్తామని ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు.

మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళల్లో రాజకీయ చైతన్య వస్తేనే సామాజికంగా ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. దళితులు రాజకీయాల్లోకి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో జరిగిన "మహిళా సాధికారత -ప్రభుత్వ విధానాలు" అనే అంశంపై జరిగిన సదస్సులో ఎంపీ బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలంటే దళితులు, మహిళలు రాజకీయంగా ఎదగాలన్నారు. రాజ్యాంగ హక్కులను దళితులు వందశాతం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సమస్యలు అన్ని పరిష్కారం కావాలంటే రాజ్యాధికారం ఒకటే మార్గం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగపరంగా దళితులు, స్త్రీలపై ఉన్న వివక్షను తొలగించారని ,జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే మహిళలకు విద్యా పరమైన స్వేచ్ఛ తీసుకొచ్చారన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి అన్నారు. దామోదర్ సంజీవయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ సుధ మాట్లాడుతూ దళితులకు ఉన్నత విద్య గగనంగా మారిందన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతుందని, మళ్లీ వలసలు పెరిగిపోయాయన్నారున. రాజకీయంగా మహిళలు దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన ఏ ఎం ఎస్ అధ్యక్షులు బొడ్డు కళ్యాణ్ రావు మాట్లాడుతూ పిల్లల్లో నైతిక విలువలు పెంచే విధంగా, మంచి ప్రవర్తన అలవర్చుకునేటట్లు మహిళలు శిక్షణ ఇవ్వాలన్నారు. మన ఇంటి నుంచే మార్పు మొదలవ్వాలని, ఇదొక ఉద్యమంగా సాగాలని పిలుపునిచ్చారు. జ్ఞానం ఉంటేనే సమాజంలో రక్షణ పొందగలమన్నారు. ఏఎంఎస్సి కార్యదర్శి జెవి ప్రభాకర్ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతులవుతున్నారని, వారు రాజకీయంగా ఎదగాలంటే మహిళా బిల్లు అమల్లోకి రావాలన్నారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై మొదటిసారిగా అంబేద్కర్ భవనం విచ్చేసిన సందర్భంగా ఎంపీ బాబురావును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సి, ఎస్టి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై. వసంతకుమారి, బీరా రత్నకుమారి, ఎంఎంఎస్ కార్యవర్గం జి సత్యనారాయణ ,ఆర్ సరస్వతి, కాంతారావు ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676